





# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 177 వెల : 4 గురువారం 12 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్11:** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలం గాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండి పడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కుల గణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం

మిగతావి 2లో



# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

- వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
- అడ్లూరికి సంక్షేమం...శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్,జూన్11:** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం ఢిల్లీ నుం చి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు..

మిగతావి 2లో



## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

- ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ,జూన్11:**దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసు లు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా

మిగతావి 2లో

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్



**హైదరాబాద్,జూన్11:** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధి ంచి పలు ప్రశ్నలు సంధించింది.

మిగతావి 2లో

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి



**ములుగు,జూన్11:** గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర

మిగతావి 2లో



## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

**హైదరాబాద్,జూన్11:**తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు

మిగతావి 2లో

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహన్ని తీర్చిన దార్శినికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు:కెటిఆర్



**హైదరాబాద్,జూన్11:** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు

మిగతావి 2లో

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జూన్11:** తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండి పడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉంద న్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపా లని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపా ఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## కెసిఆర్ నిబద్ధ రాజకీయ నేత: హరీష్ రావు

హైదరాబాద్,జూన్11:తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

హైదరాబాద్,జూన్11: తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

## పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

హైదరాబాద్,జూన్11: హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధిం చారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచి ర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రం గాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

## కారును ఢీకొన్న బస్సు - ముగ్గురు వ్యక్తుల మృతి

రంగారెడ్డి,జూన్11:రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన




సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడు గురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది.

## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్ఠానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్‌ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు.

# రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకరమైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుంది. 100 జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లర గాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం.. చివరకు శాఖలు కేటాయించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# మునుగోడులో అమ్మమాట.. అంగన్‌వాడీ బాట



**మునుగోడు, జూన్ 11 :** మునుగోడు మండల కేంద్రంలోని 2, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీడీపీఓ లావణ్యకుమారి ఆధ్వర్యంలో చిన్నారులు అంగన్‌వాడీ బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శిరీషా, అంగన్‌వాడీ టీచర్లు పి.పద్మ, సీహెచ్ లక్ష్మీ, ఎం.వినోద, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా యోగి రాజీనామా చేశారా : బెంగళూరు ఘటనపై ఖర్గే






**బెంగళూరు,** ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. గత బుధవారం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన ఈ తొక్కిసలాటలో 11 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో అధికార కాంగ్రెస్‌పై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుందంటూ ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఘటనకు బాధ్యత వహిస్తూ.. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హోంమంత్రి జి పరమేశ్వర రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తాజాగా స్పందించారు. ఇది కేవలం ప్రమాదమేనని ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఇలాంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయని చెప్పారు. 'కుంభమేళా సమయంలో జరిగిన తొక్కిసలాటకు ఎవరైనా రాజీనామా చేశారా..? అక్కడ లక్షలాది మంది పుణ్య స్నానాలు చేశారు. మృతదేహాలు తేలడం చూశాం. అంతేకాదు, కొవిడ్ సమయంలో కూడా చాలా మంది మరణించారు. వీటికి బాధ్యత వహిస్తూ యోగి (యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశిస్తూ) రాజీనామా చేశారా..?' అని ఖర్గే ప్రశ్నించారు. ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగి ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. కానీ ఇది ప్రమాదవశాత్తూ జరిగిందని, ఈ ఘటనపై తమ నాయకులు ఇప్పటికే క్షమాపణలు కూడా చెప్పారని ఖర్గే చెప్పుకొచ్చారు.కాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఇటీవలే ఇదే తరహా వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. 'ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇంతకంటే దారుణమైనవి చోటుచేసుకున్నాయి. కుంభమేళాలోనూ తొక్కిసలాట జరిగింది. 50-60 మంది చనిపోయారు. నేను ఘటనను సమర్థించడం లేదు. జరిగిందంతే' అని మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు.కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది.

# పారుపల్లిలో పశుగ్రాసం పెంపకంపై రైతులకు అవగాహన



**రాజాపేట, జూన్ 11 :** రాజాపేట మండలం పారుపల్లిలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో పప్పు జాతి పశుగ్రాసాల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పప్పు జాతి పశు గ్రాసాల రకాలు, మేలైన విత్తనాలు వాటిని ఏ విధంగా సాగు చేయాలో వివరించారు. పశువులకు, జీవాలకు వాటిని వినియోగిస్తూ ఏ విధంగా పచ్చిమేత, ఎండుమేతతో పాటు దాణా ఖర్చు తగ్గించుకోవచ్చో అవగాహన కల్పించారు. అదేవిధంగా గడ్డి కత్తిరించే యంత్రాల చాప్ కట్టర్ వినియోగంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చంద్రారెడ్డి, రఘునాథపురం పశువైద్యాధికారి భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

# 24 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్ వెయిటింగ్ లిస్టు ప్యాసింజెర్లకు కన్ఫర్మ్ టికెట్‌పై రైల్వేశాఖ ట్రయల్స్



**న్యూఢిల్లీ:** రైలు ప్రయాణికులకు రిజర్వేషన్ టికెట్ కన్ఫర్మేషన్ ఇప్పుడు రైలు బయలుదేరడానికి కేవలం నాలుగు గంటల ముందే తెలుస్తోంది. అయితే వెయిటింగ్ లిస్టులో ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ కన్ఫర్మేషన్ గురించి రైలు బయలుదేరడానికి 24 గంటల ముందే లిస్టును తయారు చేసే ప్రక్రియపై రైల్వేశాఖ ట్రయల్స్ నిర్వహిస్తున్నది. దీనిపై రైల్వే మంత్రిత్వశాఖ బుధవారం ప్రకటన చేసింది. పైలెట్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపడుతున్నటు అధికారులు చెప్పారు.ఒకవేళ ప్రయాణికుల నుంచి పాజిటివ్ స్పందన వస్తే, అప్పుడు ఈ విధానాన్ని అమలు చేసే అవకాశం ఉంటుందని రైల్వేశాఖ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. 24 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్‌పై పైలెట్ ప్రాజెక్టును బికనీర్ డివిజన్‌లో చేపడుతున్నారు. ప్రస్తుతం 4 గంటల ముందు చార్ట్ ప్రిపరేషన్ జరుగుతున్నా.. ఆ సమయానికి 24 గంటలకు పెంచనున్నట్లు తెలస్తోంది. రైల్వే బోర్డు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ దీనిపై మాట్లాడారు. వెయిటింగ్ లిస్టు కేటగిరీలో ఉన్న ప్రయాణికులు తమ ప్రయాణం గురించి ఆందోళన చెందుతున్నారని, వాళ్లను దృష్టిలో పెట్టుకుని 24 గంటల ముందే టికెట్ కన్ఫర్మేషన్ చేస్తున్నట్లు చెప్పారు.ఒకవేళ టికెట్ కన్ఫర్మ్ అయితే, ఆ ప్యాసింజెర్ టికెట్‌ను రద్దు చేస్తే అప్పుడు అతను ఎక్కువ అమౌంట్ కోల్పోయే ప్రమాదం ఉంది. క్యాన్సలేషన్ పాలసీ ప్రకారం రైలు బయలుదేరడానికి 12 నుంచి 48 గంటల మధ్య కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేస్తే, అప్పుడు టికెట్ అమౌంట్‌పై 25 శాతం మాత్రమే వెనక్కి ఇచ్చేస్తారు.

# బస్సులను పెంచమంటే చార్జీలు పెంచిన నీతిమాలిన ప్రభుత్వం : బంటు సందీప్



**పెన్‌పహాడ్, జూన్ 11 :** బస్సు సర్వీసులను పెంచమంటే నీతిమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు పెంచిందని తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్ అన్నారు. బుధవారం ఆయన స్పందిస్తూ.. పెంచిన బస్ పాస్ ధరలను వెనక్కి తీసుకుని, విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు అందజేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న బస్ పాస్ చార్జీల పెంపు నిర్ణయంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తనున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు, కళాశాలలు రీ ఓపెన్ అవుతున్న సందర్భంగా బస్ పాస్ చార్జీలు పెంచి విద్యార్థులను ఈ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరించిందని ఆయన దుయ్యబట్టారు.ప్రభుత్వ నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 11 లక్షల విద్యార్థులపై అదనపు భారాన్ని మోపడమే అవుతుందన్నారు. పట్టణాలు, నగరాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల్ని అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. పెంచిన అన్ని రకాల చార్జీలను వెంటనే తగ్గించాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఉచిత బస్ ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# ఉగ్రవాదులకు పాకిస్థాన్ సురక్షితం.. అందుకే బిన్ లాడెన్ : విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ:** భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బ్రస్సెల్స్ వేదికగా దాయాది పాకిస్థాన్ పై విమర్శలు చేశారు. పాకిస్థాన్.. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తోందని ఆరోపించారు. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య సరిహద్దు సమస్య కంటే ఉగ్రవాదమే పెద్ద సమస్య అని ఆయన చెప్పారు.యూరోపియన్ యూనియన్ నాయకులను కలిసేందుకు బ్రస్సెల్స్ వెళ్లిన మంత్రి జైశంకర్ అక్కడి మీడియాతో మాట్లాడారు. భారత్-ఈయూ బంధం భవిష్యత్తులో మరింత బలపడుతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. చర్చల ద్వారా ఈయూతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం చేసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు.పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్‌పై దాడికి పాల్పడటాన్ని అప్పట్లో అంతర్జాతీయ మీడియా తప్పుపట్టింది. ఈ అంశంపై కూడా జైశంకర్ స్పందించారు. భారత్-పాకిస్థాన్ మధ్య తాజా సంఘర్షణలకు కారణం సరిహద్దు సమస్య కాదని, ఉగ్రవాద సమస్య అని అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు అడ్డాగా మారిందని విమర్శించారు.పాకిస్థాన్ ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశం కాబట్టే అక్కడి మిలిటరీ ఏరియాల్లో ఏళ్లుగా ఉగ్రవాదులు ఆశ్రయం పొందుతున్నారని జైశంకర్ ఆరోపించారు. ఆ దేశం ఉగ్రవాదులకు సురక్షితం కాకపోతే ఒసామా బిన్ లాడెన్ అక్కడే ఎందుకు దాక్కుంటాడని ప్రశ్నించారు. అంతర్జాతీయ మీడియా, సమాజం ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని తాను ఆశిస్తున్నానని అన్నారు.

# ఈ రోడ్డుపై నుంచి వెళ్లాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సిందే.



**టేక్మాల్, జూన్ 11 :** గుంతలమయంగా ఉన్న రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. దీనికితోడు గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి రోడ్డంతా బురదమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. టేక్మాల్ నుంచి జోగిపేటకు వెళ్లేందుకు రోడ్డును విస్తరించి తారు రోడ్డు వేశారు. అయితే ధనూర గ్రామం దాటిన తర్వాత బ్రిడ్జి నిర్మించినప్పటికిని తారు రోడ్డు వేయలేదు. మట్టిరోడ్డు కావడంతో గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షానికి వరదనీరు గుంతల్లో చేరింది.వాహనాల రాకపోకలతో బురదమయంగా మారింది. ఈ దారిన ప్రయాణించే వాహనదారులు బురదమయంగా ఉన్న రోడ్డుతో పడరాని పాట్లు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులైతే సర్కస్ ఫీట్లు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో బైక్ పై వెళ్లేవారు అదుపు తప్పి కింద పడిపోయి గాయాల పాలవుతున్నారు. నిత్యం వ్యాపారులు, ఉద్యోగులు, ఇతరత్రా అవసరాల నిమిత్తం జోగిపేటకు ఈ దారిన వెళుతుంటారు.కారులో వెళ్లేవారు బొడ్మట్‌పల్లి నుంచి తిరిగి వెళ్తుండగా, ఆటోలు, బైక్‌లపై వెళ్లేవారు మాత్రం ఈ దారి మీదుగానే ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. అలాంటిది రోడ్డు గుంతలుగా, బురదతో నిండిపోవడంతో ఇటు నుంచి వెళ్లాలంటేనే జంకుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# ఆలేరు కేంద్రంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి : పసునూరి వీరేశం



**ఆలేరు టౌన్, జూన్ 11 :** నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు పేరుకే అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉందని, కానీ ఆలేరుకు రావాల్సిన కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోవడం వల్ల ఆలేరు ప్రాంతాన్ని పాలకులు పూర్తిగా విస్మరించారని ఆయన మండిపడ్డారు. గతంలో ఆలేరులో ఉన్న ఆర్ అండ్ బి కార్యాలయం యాదగిరిగుట్ట తరలించడం జరిగిందన్నారు. అలాగే ఆలేరుకు రావాల్సిన ఏసీపీ కార్యాలయం, ఆలేరులో ఉండాల్సిన సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఆలేరుకు రావాల్సిన వంద పడకల హాస్పిటల్ యాదగిరిగుట్ట ప్రాంతానికి తరలించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తాజాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుర్కపల్లికి తరలించడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు. పాలకులు ఆలేరు ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, దాదాపు 18 నెలలు కావస్తున్నా ఇంతవరకు అధికార ప్రకటన రాకపోవడం శోచనీయమన్నారు. ఈ విధంగా ఆలేరులోని కార్యాలయాలు వేరే ప్రాంతానికి తరలిస్తే 2026లో జరిగే డీలిమిటేషన్‌లో ఆలేరు అసెంబ్లీ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.వెంటనే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి ఆలేరు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన అధికార ప్రకటన చేయించాలన్నారు.నియోజకవర్గఆలేరులో ఉన్న ఆర్ అండ్ బి కార్యాలయం యాదగిరిగుట్ట కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ప్రాంతాన్ని పూర్తిగా స్కూల్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేయించాలని ఈ సమావేశంలో అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపును వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేశ్, నంద గంగేశ్, కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, బిక్కిరి సహదేవ్, బాంబే రవి పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కొలిక్కి వచ్చిన రైతుల పంట పొలాల దారి

### రైతుల నక్ష దారి సమస్య పరిష్కరిస్తాం టీజీఐఐసి జోనల్ మేనేజర్ అనురాధ.





**మనోహరబాద్ :** గత కొన్ని సంవత్సరాలుగా టీజీ ఐ ఐ సి అధికారుల తప్పుడు సర్వేలతో ఇబ్బంది పడుతున్న రైతులకు నేటితో కొంచెం ఉపసహణం కలిగిందని రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వివరాల ప్రకారం మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, మజీద్ పల్లి గ్రామ శివారులో చెందిన నక్షదారిని పర్యవేక్షణ లోపంతో చుట్టుపక్కల రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పరిశ్రమలకు భూములు కేటాయించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ మజీద్ పల్లి ఎన్.కె గ్రామానికి వెళ్లాల్సిన పంట పొలాలకు దారి లేకుండా చేయడంతో గత కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమలు రావడం రైతులు అడ్డుకోవడం ఇదే తరహాలో సమస్యకు పరిష్కారం లేకుండా పోతుంది. రైతుల విజ్ఞప్తి మరియు పారిశ్రామిక వాడల యాజమాన్యుల చొరవతో బుధవారం నాడు ముప్పిరెడ్డిపల్లి మజీద్ పల్లి పంట పొలాలకు వెళ్లే లక్షదారిని టీజీఐసీ జోనల్ మేనేజర్ అనురాధ అడిషనల్ మేనేజర్లు తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి ఆదేశాల మేరకు మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఉప తాసిల్దార్ కౌశిక ఆర్ఐ దీక్షిత్ డిజిటల్ సర్వే తో సర్వే నిర్వహించి రైతులకు 33 ఫీట్ల వెడల్పుతో 120 గజాల పొడవుతో కూడిన స్థలాన్ని కేటాయించాలని స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి టీజీఐఏసి అధికారులకు సర్వే రిపోర్టు పంపించి వాడికి రోడ్డు ఏర్పాటు అయ్యేలా చూడాలని నివేదిక ఇస్తామని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ మేనేజర్ అనురాధ నివేదిక ప్రకారం చర్యలు తీసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా మ్యాప్ లో రోడ్డు మార్కింగ్ పెట్టి మరోసారి ఇబ్బంది కలగకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానికంగా కేటాయించిన పరిశ్రమ యజమానులతో మాట్లాడి రైతులను వాళ్ల దగ్గర నుంచి నష్టపోయిన భూమికి పరిహారమా లేదా భూ బదలాయింపు కింద న్యాయం చేస్తామని పరిశ్రమ యజమానులకు హామీ ఇచ్చారు. ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది లక్ష్మణరావు సర్వేయర్ తరు ముప్పిరెడ్డిపల్లి మజీద్ పల్లి గ్రామాలకు చెందిన రైతులు రైతులు పెంటయ్య, పద్మయ, సంజీవ రెడ్డి శ్రీరాములు, రమేష్ అశోక్ బాల పోచయ్య, బాలయ్య,తదితరులు పాల్గొన్నారు...

# భూభారతి తో రైతు సమస్యలు పరిష్కారం చేయాలి : నాయకులు అబ్బురి బాలేష్



**తూప్రాన్ :** రైతులకు భూభారతి తో సమస్యల పరిష్కారం లబిస్తుంది అని నాయకులు బబ్బురి బాలేష్ అన్నారు. బుధవారం తూప్రాన్ మండలం లోని నాగులపల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి సదస్సు లో ప్రజలు తమ సమస్యలు వినతి లు చేసుకోకవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ తాసిల్దార్, ఆర్ఐ ప్రేమ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీసులకు ఘనంగా వీడ్కోల

**కుత్బుల్లాపూర్ :** బదిలీపై వెళ్తున్న పోలీసులకు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు చేయడం అనేది ఒక గొప్ప సంప్రదాయం అని జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళ్తున్న ఆరుగురు పోలీస్ సిబ్బందికి పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. అనంతరం ప్రస్తుతం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐలు, కానిస్టేబుల్ లతో కలిసి వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న వారిలో ఏఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ స్వరూప, ఉమెన్ కానిస్టేబుల్ మణిరత్నకుమారి, కానిస్టేబుల్ లక్ష్మణ్, హెడ్ కానిస్టేబుల్ మహాదేవ్, కానిస్టేబుల్ ప్రకాష్ లో ఉన్నారు. ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన పోలీస్ సిబ్బందికి వారి సేవలకు గుర్తింపుగా సన్మానం చేయడం ద్వారా ప్రస్తుతం స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా, వారు తమ సేవలను మెరుగ్గా అందించడానికి ప్రేరణ లభిస్తుందన్నారు. ఎక్కడ పనిచేసిన అంతర్ కరణ శుద్ధితో మనం చేస్తున్న వృత్తికి వన్నె తేవాలని సూచించారు




# ఐ ఐ టి మన్నే విశ్వత ఆల్ ఇండియా ఉత్తమ ర్యాంక్ సాధించిన మన్నె కులం సంగం అభినందించారు

**సదాశివపేట :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మన్నే కుల సంఘం ఐ ఐ టీ జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాలలో సంగారెడ్డి కి చెందిన మన్నే లక్ష్మి వెంకట్ దంపతుల ద్వితీయ కుమార్తె మన్నే విశ్వత అల్ ఇండియా 1841 ఉత్తమ ర్యాంకు సాధించిన సందర్భంగా మన్నే కుల సంఘం సంగారెడ్డి జిల్లా వారు కలిసి అభినందించారు. ఈ లాగే మన మన్నే కులానికి మంచి పేరు తేవాలని కోరారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు మన్నే నారాయణరాష్ట్ర ఉపాధ్యక్షులు డి బుదయ్య ప్రధాన కార్యదర్శి మన్నే వెంకట్ సంయుక్త కార్యదర్శి మన్నే శ్రీనివాస్ఉపాధ్యక్షులు ఇ మల్లేశం,మన్నే శివకుమార్ ఉప కార్యదర్శి రంగయ్య, మన్నే భీమ్ రావు పాల్గొనడం జరిగింది



# సంగారెడ్డిలోమన్నే కుల సంఘం జాయింట్ కలెక్టర్ కలిసి వినతి పత్రం

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మన్నే కులం విషయంలో జిల్లా లో ఉన్న 11 మండల తహశీల్దార్ కి మన్నే కుల సర్టిఫికెట్ జారీచేయడం లో ఆలస్యం చేయకూడదని వినతి పత్రం అందజేయడం జరిగింది . అలాగే వర్గీకరణ జరగక ముందు మన్నే వారు కొంత మంది మన్నే కుల సర్టిఫికెట్తీసుకోలేకపోయారు కావున వారికి తగిన సమయంలో మన్నే (44) కుల సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా జారీ చేమని సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ను కోరడం జరిగింది సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మన్నే నారాయణరాష్ట్ర ఉపాధ్యక్షులు డి. బుదయ్య ప్రధాన కార్యదర్శి మన్నే వెంకట్సంయుక్త కార్యదర్శి మన్నే శ్రీనివాస్ఉపాధ్యక్షులుఇ .మల్లేశంమన్నేశివకుమార్సహాయకార్యదర్శి సిహెచ్ రంగయ్యమన్నే భీమ్ రావు పాల్గొన్నార



# డబుల్ రూమ్ ఇండ్ల పోరాటంలో న్యాయమే గెలిచింది

### మాజీ చైర్మన్ బిజేపీ నాయకులు చంద్రరెడ్డి

**కీసర మండల :** /మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధిలో 6200 పై చిలుకు నిర్మించగా అందులో నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులకి 10 శాతం (620) ఇవ్వాలని గతంలో న్యాయస్థానం ఆశ్రయించడంతో స్టే ఆర్డర్ తెవడుం కూడా జరిగింది. అదేవిధంగా నాగారం మున్సిపల్ పరిధి పేద ప్రజలకి ఈ ఇండ్లు అందే వరకు మా పోరాటం ఆగదని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని న్యాయపోరాటానికైనా సిద్ధమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి మరియు రవీందర్ రెడ్డి, వీరేష్ గౌడు, కృష్ణ చారి పాల్గొన్నారు



# రాష్ట్ర కాంగ్రేసు సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రేసు కమిటీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన సందర్బముగ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాంగ్రేస్ పార్టీ

**వరంగల్** ప్రజా ప్రతినిధులు , కాంగ్రేస్, క్రీడా సంఘాలు నాయకులు, నాయకులు,సామాజిక సంఘ సేవకులు, మైనారటీ నాయకులు,యువజన సంఘాలు, బందుమిత్రులు తదితరులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని కలసి బొకేలతో శుభాకాంక్షలు తెలిపి శాలువలతో ఘనంగా సన్మానించారు రాష్ట్ర కాంగ్రేస్ సీనియర్ నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి గా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చాలా కాలం తర్వాత కాంగ్రేసు అధిస్టానం సరియైన గుర్తింపు ఇచ్చి టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడము సంతోషంగా ఉందని బొద్దిరెడ్డికి స్వీట్లు తినిపించి కాంగ్రేసు కలర్‌తో తేయారు చేసిన కేక్ ను కటింగ్ చేపించారు. ఈ సందర్బముగ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారికి ,టిపిసిసి అద్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ గారికి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి గారికి, జాతీయ కాంగ్రేస్ అద్యక్షలు మల్లికార్జున్ ఖార్గే గారికి మరియు హన్మకొండ జిల్లా కాంగ్రేసు అద్యక్షలు నాయిని రాజేందర్ రెడ్డి గారికి సహకరించిన అందరికి క్రుతజ్ఞతలు తెలపారు.



# అప్పుల పాలయ్యాం ఆర్థిక పరమైన పనులు చేయలేం : పంచాయతీ కార్యదర్శి లు

### ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన పంచాయతీ కార్యదర్శులు

**తూప్రాన్ :** గత 16 నెలలుగాసర్పంచ్ ల పదవి కాలం ముగిసిన నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనప్పటి నుండి గ్రామ పంచాయ ంతీలకు ఎలాంటి నిధులు అందకపోయినా గ్రామ పంచాయతీలలో సరిపడ నిధులు లేకపోయినా, చెక్కులు పెండింగ్ లో ఉన్న ఆర్థికపరమైన విధులు నిర్వహించలేమని గ్రామ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ పిలుపుమేరకు నేటి నుండి విధులు నిలిపివేస్తున్నట్లు తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రికి గ్రామపంచాయతీ కార్యదర్శు లు వినతి పత్రం సమర్పించారు. చెత్త ట్రాక్టర్ నడపడం, త్రాగునీటి నిర్వహణ ,పైపులైన్ల లీకేజీలను అరికట్టడం,పారిశుద్ధ్య పరికరాల కొనుగోలు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, ట్రాక్టర్ రిపేర్లు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, వీధిదీపాల కొనుగోలు నిర్వహణ, వివిధ ప్రభుత్వ కార్యక్రమాల సంబంధిత ఖర్చులు సైతం గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకూడదని ఇన్నిరోజులు మా వేతనం నుండి, బయట నుండి అప్పులు తెచ్చి ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శులు ఖర్చు పెట్టడం జరిగిందికానీ, ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖర్చు పెట్టి ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శుల మీద పెరిగిపోవడం ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు విడుదలవ్వకపోగా ప్రస్తుత పెండింగ్ బిల్లులు క్లియర్ కాకపోవడం వలన నేటి నుండి ఆర్థిక పరమైన విధులను నిలిపివేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీల యొక్క ట్రాక్టర్ ల యొక్క తాళాలు ఎంపీడీవో అందజేసినట్లు చెప్పారు.



# గిరిజన గురుకుల బాయ్స్ పాఠశాల భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

### తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర వ్యవస్థాప అధ్యక్షులు ధీరావత రవినాయక్,ప్రధాన కార్యదర్శి కొర్రా శంకర్ నాయక్ డిమాండ్.

**దామరచర్ల 11 జూన్( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో గల బాలుర గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన గురుకుల పాఠశాల భవనం నిర్మాణ పనులను తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర బృందం పరిశీలించిన సందర్భంగా టి.ఆర్.జి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలో ఉన్నటువంటి ట్రైబల్ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలకు సంబంధించిన శాశ్వత భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని తెలియజేస్తూ ఇప్పటికి కేవలం 10 శాతం పనులు కూడా పూర్తి కాలేదని ఈ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు దామరచర్ల మండల కేంద్రంలోని నార్కెట్ పల్లి - అద్దంకి జాతీయ రహదారి ప్రక్కన కనీసం ప్రహరీ గోడ లేనటువంటి అద్దె భవనములో విద్యార్థులు ఎటువంటి వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతూ విద్యను అభ్యర్థిస్తున్నారని అలాగే ఈ పాఠశాల విద్యార్థులకు కనీసం తరగతి గదులు కూడా సరిపడ లేకపోగా డార్మెటరీస్ కూడా సరిపడ అందుబాటులో లేదని మరియు స్నానపుగదులు,మరుగుదొడ్లు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా లేని పరిస్థితి ఉందని,రక్షిత మంచినీరు కూడా లేదని మొత్తంగా చెప్పాలంటే విద్యార్థులకు గురుకుల పాఠశాలలో అకడమిక్ వాతావరణం లేదని తీవ్రమైన విమర్శలు చేస్తూ ఇటువంటి అనేక సమస్యల నడుమ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పం గాడి తప్పే ప్రమాదం ఉందని,కావున సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికాలు వెంటనే భవన నిర్మాణ గుత్తేదారులతో చర్చించి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించి విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్య అభ్యసించేందుకు తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్,నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, శంకర్ తోపాటుగా పాల్గొన్నారు.




# ఒత్తిడి రహిత జీవితానికి యోగా :శిఖా శాంసన్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-పల్నాడు జిల్లా కోసూరు మండలం ఊటుకూరులో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీని పురస్కరించుకొని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో బుధవారం యోగాపై అవగాహన ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ హాజరై మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరగబోయే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న, ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా యోగాను ప్రతి ఒక్క ఇంటికి కే కాకుండా ప్రతి వ్యక్తికి కూడా అందేలా మనమందరం కృషి చేయాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా వైద్య ఆరోగ్యశాఖ తరపున మండలంలో జూన్ 21 వరకు ప్రతిరోజు యోగ పై ఏదో ఒక రకమైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలను జాగృతం చేస్తున్నామని తెలిపారు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్రబి2025 ను గట్టి సంకల్పంతో ప్రతి ఒక్కరు భావితరాల వారికి అందించాలని సంకల్ప ద్వేయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒత్తిడి రహిత జీవితానికి యోగ ఉపయోగపడుతుందని, దయాబెటిస్, హైపర్ టెన్షన్, స్థూల కాయం వంటి జీవనశైలి రుగ్మతను నుంచి యోగ రక్షణ కల్పిస్తుందని శాంసన్ అన్నారు. ఆరోగ్య, ఆనంద, ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరు తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. యోగ సాధనలో మానసిక సమస్యలకు శారీరిక రుగ్మతల నుండి విముక్తి కూడా లభిస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు యోగాపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాబుల వివరించారు. యోగా కేవలం వ్యాయామము కాదు అది ఒక జీవన విధానం అని ఆమె అన్నారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాబుల, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఇమాంపూర్ లో వాహనాల రద్దీరీత్యా స్పీడ్ బేకర్స్ ఏర్పాటు చేయాలని కార్యదర్శి కి : గ్రామస్థుల వినతి


**తూప్రాన్ :** తూప్రాన్ మండలం ఇమ ంపూర్ గ్రామంలో అల్లాపూర్ ఇమంపూర్ రహదారి పై పంచ ప్రాణ లింగేశ్వర స్వామి (అమ్మగుడి) దేవాలయం వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఇమంపూర్ గ్రామస్తులు కార్యదర్శి లావణ్య కు వినతి పత్రం అంద చేశారు. నిత్యం వంద లాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది దానిని దృష్టిలో ఉంచుకుని సమబంధిత శాఖకు సిపారసు చేయాలని విజ్ఞప్తి లో గ్రామస్తులు కోరారు.



# తల్లి మందలించిందని మనస్థాపంతో ఇంటి నుండి వెళ్లిపోయిన మహిళ

### భర్త ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మిర్యాలగూడ రూరల్ పోలీస్ సిబ్బంది...

**మిర్యాలగూడ 11 జూన్( న్యూస్ : 9 )** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన కొండ కృష్ణ తండ్రి వెంకటయ్యకు యాదగిరిపల్లి గ్రామానికి చెందిన నాగయ్య యొక్క కూతురు ధనలక్ష్మితో గత 15 సంవత్సరాల క్రితం వివాహం కాగా వారికి ఇద్దరు ఆడపిల్లల సంతానం కాగా కొండా కృష్ణ తన భార్య ధనలక్ష్మి హైదరాబాదులో నివాసం ఉంటూ మసాలాలకు సంబంధించిన చిరువ్యాపారం చేస్తూ ఈ నెల 9న,రాత్రి 7 గంటల సమయంలో కొండా ధనలక్ష్మి హైదరాబాదు నుండి తన తల్లి గ్రామమైన యాదగిర్ పల్లి లోని కట్టెబోయిన నాగయ్య ఇంటికి రాగా ధనలక్ష్మి యొక్క అమ్మ పార్వతమ్మ తన పాత విషయాలు మనసులో పెట్టుకుని తిట్టగా ధనలక్ష్మి మనస్థాపంతో అక్కడి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయినదని అలాగే హైదరాబాద్ కూడా రాలేదని ధనలక్ష్మి యొక్క భర్త కొండా కృష్ణ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు పై సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పత్రిక ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది. ఈ ఫోటోలో కనిపిస్తున్న మహిళ యొక్క సమాచారం తెలిస్తే దగ్గరలోని పోలీస్ సిబ్బంది వారికి తెలియజేయాలని తెలియజేయడం జరిగింది.



## ఆహ్వానించి.. పూలమాల వేసి.. చెంపచెల్లుమనిపించాడు..

# యూపీ నేతపై కార్యకర్త దాడి

**జౌన్‌పూర్:** ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో సుహల్‌దేవ్ స్వాభిమాన్ పార్టీ నేతపై కార్యకర్త వెరైటీ రీతిలో విరుచుకుపడ్డాడు. తొలుత ఆ నేత గురించి గొప్పగా మాట్లాడి, ఆ తర్వాత అతని మెడలో దండ వేసి, ఆ తర్వాత అతని చెంపై తీవ్ర స్థాయిలో క్టొడు. ఈ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది.వివరాల్లోకి వెళ్తే.. ఆషాపూర్ గ్రామంలో మహారాజ్ సుహల్‌దేవ్ విక్టరీ డే నిర్వహించారు. ఎస్‌ఎస్పీ జాతీయ అధ్యక్షుడు మహేంద్ర రాజ్‌భర్‌ను ఆ కార్యక్రమానికి ఆహ్వానించారు. జఫ్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజ్‌భర్ వర్గ ప్రజలు అధిక సంఖ్యలో ఉంటారు. అక్కడ రాజ్‌భర్ విగ్రహాన్ని స్థాపించేందుకు భూమి పూజ నిర్వహించారు. దాని కోసం మహేంద్రను చీఫ్ గెస్ట్‌గా ఆహ్వానించారు.అయితే పార్టీ



కార్యకర్త బ్రిజేశ్ రాజ్‌భర్.. ఆ కార్యక్రమంలో తొలుత మహేంద్ర మెడలో పూలమాల వేశారు. ఆ వెంటనే అతను మహేంద్రపై దాడి చేశాడు. చెంప చెల్లుమనిపించాడు. యూపీలో ఓ పార్టీ నేతపై కార్యకర్త దాడి చేశాడు. స్టేజ్‌మీదకు ఆహ్వానించి, పూలమాల వేసి. ఆ తర్వాత అతనిపై అటాక్ చేశాడు. ఈ ఘటన జౌన్‌పూర్ జిల్లాలో జరిగింది. ఆ వీడియో వైరల్ అవుతున్నది.తీవ్ర స్థాయిలో పంచ్‌లు విసిరాడు. జనం చూస్తుండగానే ఈ ఘటన జరిగింది.ఈ ఘటన పట్ల మహేంద్ర రాజ్‌భర్ స్పందించారు. యూపీ మంత్రి ఓం ప్రకాశ్ రాజ్‌భర్.. తనపై దాడి చేయించినట్లు ఆరోపించారు. కానీ ఈ ఘటనపై ఇప్పటి వరకు యూపీ మంత్రి స్పందన ఇవ్వలేదు. దాడి ఘటన తర్వాత జలాల్‌పుర్ పోలీసు స్టేషన్‌లో మహేంద్ర ఫిర్యాదు చేశారు.

# దిగ్బంధనంలో బీఆర్‌కే భవన్

## భారీగా పోలీసులు మోహరింపు

**హైదరాబాద్ :** బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ నేపథ్యంలో బీఆర్‌కే భవన్‌ను పోలీసులు దిగ్బంధనం చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసి బీఆర్‌ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నారు. బీఆర్‌కే భవన్‌కు వచ్చే మూడు మార్గాలను పూర్తిగా మూసివేశారు. బీఆర్‌కే భవన్‌తో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు.కేసీఆర్‌కు మద్దతుగా



రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివస్తున్నారు. వచ్చిన కార్యకర్తలు ఎవరిని కూడా లోపలికి రాకుండా అడ్డుకుంటున్నారు. సర్కార్ వందల సంఖ్యలో పోలీసులు మోహరించి ఇక్కడ యుద్ధ వాతావరణ సృష్టిస్తుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పోలీసుల తీరుపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు.

# రాజా రఘువంశీ హత్యకు ముందు ఏం జరిగిందంటే

**ఇండోర్** రాజా రఘువంశీ హత్య ఇప్పుడు దేశమంతటా సంచలనంగా మారింది. హనీమూన్ పేరుతో భార్య అతడిని మేఘాలయకు తీసుకెళ్లి కిరాయి హంతకులతో హత్య చేయించింది. పెళ్లయిన 10 రోజులకే మే 20న రాజా రఘువంశీ, సోనమ్ దంపతులు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి హనీమూన్‌కు బయలుదేరారు.మే 23న మధ్యాహ్నం రాజా రఘువంశీ హత్యకు గురయ్యాడు. అయితే ఈ హత్య జరగడానికి ముందు జరిగిన కీలక పరిణామాలపై పోలీసులు ఆరా తీశారు. ఆ పరిణామాల ఆధారంగా కేసును పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. హత్యకు ముందు సోనమ్ దంపతలను కిరాయి హంతకులు ఎక్కడ కలిశారు..? ఎలా హత్య చేశారు..? అనే వివరాలను సేకరించారు.పోలీస్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. రాజా రఘువంశీ హత్యకు ముందు జరిగిన పరిణామాలు ఈ విధంగా ఉన్నాయి. మే 20న హనీమూన్ ట్రిప్‌లో భాగంగా ఇంటి నుంచి బయలుదేరిన రాజారఘువంశీ దంపతులు ముందుగా గువాహటిలో కామాఖ్య ఆలయానికి వెళ్లి, అక్కడి నుంచి మే 21న షిల్లాంగ్ చేరుకున్నారు. అదేరోజు ముగ్గురు కిరాయి హంతకులు ఆకాశ్, ఆనంద్, వికాస్ ఇండోర్ నుంచి వేర్వురు ట్రాన్స్‌పోర్ట్ మోడ్స్‌లో షిల్లాంగ్‌కు చేరారు. ఎవరూ గుర్తించకుండా ఉండటం కోసం ఇలా చేశారు. మే 23న రాజా రఘువంశీ, సోనమ్ దంపతులు చిరపుంజిలో ట్రెక్కింగ్‌కు బయలుదేరారు. అప్పటికే రెండు రోజులుగా వారిని అనుసరిస్తున్న ముగ్గురు కిరాయి హంతకులు రాజా రఘువంశీతో మాట కలిపారు. ఇండోర్‌లో వారివి చూసిన ముఖాలు కావడంతో రాజా వారితో కలిసిపోయారు. ఈ గుంపు అంతా కలిసి వెళ్తుండగా ఉదయం 10 గంటల సమయంలో స్థానిక గైడ్



ఆల్బర్ట్ వారిని పలకరించాడు. హిందీలో మాట్లాడుకుంటూ వెళుతున్న వాళ్లు గైడ్ సేవలు కావాలా అని ఆల్బర్ట్ అడుగగా.. అవసరం లేదని చెబుతూ వెళ్లిపోయారు. కొంచెం నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశానికి వెళ్లగానే రాజా రఘువంశీ భార్య సోనమ్ అలసట సాకుతో మెల్లగా నడుస్తూ వెనుకబడింది. హత్య కుట్ర తెలియని రాజా ఆ ముగ్గురితో మాట్లాడుతూ కొంత ముందుకు వెళ్లాడు. అదే అదునుగా భావించిన సోనమ్ 'అతడిని చంపేయండి' అని గట్టిగా అరిచింది. వెంటనే ముగ్గురూ దాడిచేసి రాజాను హతమార్చారు. ముందుగా ఒకరు రాజాపై దాడిచేయగా ఆ తర్వాత మిగిలిన ఇద్దరు కూడా అతడితో జతకలిశారు. పదునైన ఆయుధంతో తల ముందు, వెనుక నరికారు. ఆ తర్వాత మృతదేహాన్ని లోయలో పడేశారు. మృతదేహాన్ని లోయలో పడేయడంలో హంతకులకు సోనమ్ కూడా సహకరించింది.ఆ తర్వాత సోనమ్‌ను ట్యాక్సీ ఎక్కించి మాకడోక్ నుంచి షిల్లాంగ్ పంపించారు. సోనమ్ అక్కడి నుంచి రోడ్డు మార్గంలో గువాహటికి అక్కడి నుంచి రైలులో ఇండోర్‌కు వెళ్లింది. మిగతా ముగ్గురు నిందితులు కూడా మరో ట్యాక్సీలో గువాహటికి చేరుకుని, అక్కడి నుంచి వేర్వేరు రైళ్లలో ఇండోర్‌కు వెళ్లార అయితే సోనమ్ ప్రియుడు, హత్యకు ప్రధాన సూత్రధారి అయిన రాజ్ కుశ్వాహ మేఘాలయకు నేరుగా వెళ్లలేదు. ఇండోర్‌లోనే ఉండి అడుగడుగున సోనమ్‌కు, కిరాయి హంతకులకు మధ్య కోఆర్డినేట్ చేశాడు.

## దేశంలో 7,121కి పెరిగిన క్రియాశీల కేసులు

# 24 గంటల్లో ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ:** దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇక నిన్న ఒక్కరోజే 300కిపైగా కొత్త కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7 వేలు దాటింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల



నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది.

## ఈఈ నూనె శ్రీధర్ ఇళ్లల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, జూన్ 11 :** ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఇళ్లలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నది. ఇరిగేషన్ సీఏడీ డివిజన్ 8లో నూనె శ్రీధర్ విధులు నిర్వర్తిస్తున్నారు. చొప్పదండిలోని ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయంలో శ్రీధర్ పని చేస్తున్నారు. ఇక ఆయనకు సంబంధించి 12 చోట్ల ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. ఇరిగేషన్ శాఖలో ప్రాజెక్టులు కట్టబెట్టి వందల కోట్లు సంపాదించారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.ఈ



నేపథ్యంలో హైదరాబాద్ సహా, కరీంనగర్, బెంగళూరులో సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. బెంగళూరులో నాలుగు చోట్ల, హైదరాబాదులో ఆరు చోట్ల తనిఖీలు జరుగుతున్నాయి. శ్రీధర్ కు సంబంధించిన బంధుమిత్రులు, కుమారుడుతో పాటు తన సన్నిహితుల ఇళ్లలో సోదాలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కరీంనగర్ లో శ్రీధర్ ను అదుపులో తీసుకొన్న ఏసీబీ హైదరాబాద్ తీసుకొస్తున్నట్లు సమాచారం.

# ప్రియురాలితో జల్సాలు సొంత ఇంట్లో దొంగతనం

## చేసిన యువకుడు అందరూ ఫంక్షన్‌కు వెళ్లడంతో

**వరంగల్,** జల్సాలు, ఈజీ మనీకి అలవాటు పడ్డ కొందరు యువతీయువకులు.. దారుణాలకు పాల్పడుతున్నారు. మన, పర బేధం లేకుండా.. మంచి, చెడు విచక్షణ కోల్పోయి నేరాలు చేస్తున్నారు. ఇక తాజాగా ఓ యువకుడు ప్రియురాలితో కలిసి జల్సాలు చేయడం కోసం ఎంతకు తెగించాడంటే.. ఏకంగా సొంతింటికే కన్నం వేశాడు. బంగారం, డబ్బులు మాయం చేశాడు. అయితే దొంగతనం చేసి తెచ్చిన బంగారాన్ని అమ్ముదామని భావించిన యువకుడికి పోలీసులు ఊహించని షాకిచ్చారు. అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడంతో ఇంటి దొంగ గుట్టురట్టయ్యింది. ఆ వివరాలు.. ఈ సంఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖిలా వరంగల్ పడమర కోటకు చెందిన ఆర్ఎంపీ గుర్రపు రామకృష్ణ ఇంట్లో మూడు రోజుల క్రితం అనగా జూన్ 8న ఆదివారం నాడు భారీ ఎత్తున చోరీ జరిగింది. 16 తులాలా బంగారాన్ని దోచుకెళ్లారు. రామకృష్ణ ఆదివారం నాడు హైదరాబాద్‌లో ఓ వివాహానికి హాజరవ్వడం కోసం ఇంటికి తాళం వేసి బయలుదేరాడు. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే సయమానికి తాళం పగులగొట్టి ఉంది.దీంతో రామకృష్ణకు షాక్ కొట్టినట్లు అయ్యింది. కారణం తన దగ్గర ఉన్న 16 తులాల బంగారాన్ని ఇంట్లోని బీరువాలో దాచి.. ఫంక్షన్‌కి వెళ్లాడు. ఇప్పుడు వచ్చి చూసేసరికి తాళం పగులకొట్టి ఉండటంతో అతడి గుండె ఆగినంత పనయ్యింది. ధైర్యం చేసి ఇంట్లోకి వెళ్లి చూస్తే




ఏముంది బీరువాలోని దాచిన బంగారం చోరీకి గురైనట్లు అర్థం అయ్యింది.వెంటనే రామకృష్ణ దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. రామకృష్ణ ఇంటికి వెళ్లి పరిశీలించారు. వేలి ముద్రలు సేకరించారు. ఆ తర్వాత దర్యాప్తులో పోభాగంగా పోలీసులు మంగళవారం నాడు ఫోర్ట్‌రోడ్ కూడలిలో వచ్చే వెహికల్స్‌ని చెక్ చేయసాగారు. అయతే పోలీసులు ఇలా వాహనాలను చెక్ చేస్తుండగా.. ఓ కుర్రాడు అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నం చేశాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఇంతకు పోలీసులు పట్టుకున్న ఆ కుర్రాడు ఎవరో కాదు.. స్వయాన గుర్రపు రామకృష్ణ కొడుకైన గుర్రపు జయంత్. ఇక అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. అసలు విషయం చెప్పాడు. వాళ్లింట్లో బంగారం దొంగతనం చేసింది తానే అని జయంత్ అంగీకరించాడు. అతడు వరంగల్‌లోని చైతన్య డిగ్రీ కాలేజీలో బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇక అదే కాలేజీలో చదువుతున్న ఓ యువతిని లవ్ చేశాడు. ఆమెతో కలిసి జల్సాలు చేయడం కోసం సొంత ఇంటికే జయంత్ కన్నం వేశానని అంగీకరించాడు.అంతేకాక గతంలో వరంగల్‌లో డిగ్రీ చదువుతూనే.. హైదరాబాద్‌లో ఫుడ్ కోర్ట్ ప్రారంభించి.. నష్టాలపాలయ్యాడు. వాటిని తీర్చడం కోసం ఫ్రెండ్స్ దగ్గర అప్పులు చేశాడు. ఈ సమస్యల నుంచి బయటపడటం కోసం.. అలానే ప్రేయసితో కలిసి ఏంజాయ్ చేయాలని భావించి ఈ దొంగతనానికి ప్లాన్ చేశాడు. ఆదివారం ఇంట్లో వారంతా ఫంక్షన్‌కి వెళ్లడంతో బీరువాలో దాచిని 16 తులాల బంగారం దొంగతనం చేశాడు.ఆ తర్వాత దానిలో కొంత బంగారాన్ని కరిగించి అమ్మి నగదు చేసుకోవాలని భావించాడు. ఈ ప్రయత్నంలో ఉండగానే అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇక జయంత్ వద్ద నుంచి బంగారం, బైక్, మొబైల్ ఫోన్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఇంత త్వరగా కేసు చేధించిన పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు

## వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన..

## గులాబీ శ్రేణుల ప్లకార్డుల ప్రదర్శన



**మర్కూక్, జూన్ 11 :** కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. కేసీఆర్‌ను 50 నిమిషాలపాటు విచారించారు. కమిషన్‌కు కేసీఆర్ నివేదిక ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కూడా కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు .కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్ విచారణ నేపథ్యంలో కేసీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు మర్కూక్ మండలం ఎర్రవల్లి ఫాంహౌజ్ వద్దకు బుధవారం ఉదయం ఆయా మండలాల నుండి చేరుకొని ప్లకార్డులను ప్రదర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు వినూత్నంగా ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు.కాళేశ్వరంపై కాంగ్రెస్ కన్ను, మేడిగడ్డపై రేవంత్ కుట్రలు, తెలంగాణ బతుకుచిత్రం కాళేశ్వరం లాంటి అక్షరాలతో కూడిన ప్లకార్డుల ప్రదర్శనతోపాటు వద్దురా నాయనా%ొ%కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేసీఆర్ కాన్వాయ్‌ని అనుసరిస్తూ హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

## కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం చేస్తుంది ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 11 :** కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం చేస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎంక్వైరీ కమిషన్ పిలవడంతో ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు బీఆర్‌కే భవన్‌కు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు న్యాయ విచారణ కమిషన్ (జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్) ముందు హాజరై ధీటుగా సమాధానాలు చెబుతారని అన్నారు.ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, రాము యాదవ్, ఏకే మురుగేష్ , అనిల్ కిషోర్ గౌడ్, అమిరుద్దీన్, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, లడ్డు నరేందర్ రెడ్డి, హేమంత్ పటేల్, శివ గౌడ్, చిందం శ్రీనివాస్, అరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు.కాగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ఇవాళ ముగిసిన విషయం తెలిసిందే. కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ 50 నిమిషాల పాటు విచారించారు.

## గొంతునొక్కి పిల్లల్ని చంపేందుకు తల్లి యత్నం..

## కుమార్తె మృతి, కుమారుడి పరిస్థితి విషమం

**లక్నో:** కన్న పిల్లలను చంపేందుకు తల్లి ప్రయత్నించింది. గొంతు నొక్కడంతో ఆరేళ్ల కుమార్తె మరణించింది. మూడేళ్ల కుమారుడి పరిస్థితి విషమంగా ఉన్నది.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్ జిల్లాలో ఈ సంఘటన జూన్ 9న సరోజ తన ఇద్దరు పిల్లలను కొట్టింది. భర్త సునీల్ ఆమెను అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో స్థానికులు జోక్యం చేసుకున్నారు. అయితే సోమవారం రాత్రి సరోజ మళ్లీ తన పిల్లలపై దాడి చేసింది. కొట్టడంతోపాటు వారి గొంతు నొక్కింది. ఈ నేపథ్యంలో ఆరేళ్ల కుమార్తె శాన్విని మరణించింది.

## క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి : డాక్టర్ భూక్యా నగేశ



**అర్వపల్లి, జూన్ 11 :** క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి, 2025 చివరి నాటికి వరకు భారతదేశం నుండి క్షయను పూర్తిగా నిర్మూలించాలని అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భూక్యా నగేశ్ కోరారు. బుధవారం మండలంలోని కుంచమర్తిలో టీబీ యాక్టివ్ కేసు నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎవరికైనా టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందన్నారు.ఏవరికైనా క్షయ లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశ కార్యకర్తలను, అరోగ్య సిబ్బందిని సంప్రదించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు స్థానిక సిబ్బంది వద్ద పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో అందించే మందులను వాడి వ్యాధిని అదుపులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ వీరయ్య , ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ నాగరాణి, ఆశ కార్యకర్త విజయ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పీఎం కిసాన్‌కు మోక్షమెప్పుడో

## 2018 డిసెంబర్ తర్వాత రెండోసారి అవకాశం ఇవ్వని కేంద్రం

**హుజూరాబాద్, జూన్ 11 :** వ్యవసాయంలో రైతులకు సాయం చేయాలనే ఉద్దేశంతో పంట పెట్టుబడి సాయంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10మే 2018న రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. కాగా దీనిననుసరించి కేంద్రప్రభుత్వం రైతులకు పెట్టుబడి కింద డిసెంబర్ 2018న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ప్రారంభించింది. అయితే రైతుబంధు పథకానికి కిషాన్ సమ్మాన్ యోజన పథకం నక్కకు నాగలోకానికి తేడా లాగా ఉంది.రైతుబందు పథకం అమలైనప్పటినుంచి కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు కూడా ఈ పథకం వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ వస్తుండగా కేంద్రం మాత్రం పథకం ప్రారంభమైనా తర్వాత దరఖాస్తుకు ఇచ్చిన అవకాశమే కాగా మళ్లీ ఇప్పటివరకు కొత్తగా భూమి కొనుగోలు చేసిన రైతులకు ఇవ్వలేదు మళ్లీ అవకాశం వచ్చేదెన్నడో..?ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం దరఖాస్తుకు మళ్లీ అవకాశమెప్పుడని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుబందు పథకం దరఖాస్తుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతియోట ఆగస్టు, డిసెంబర్ లో కొత్తగా పట్టేదారు పాసుబుక్కులను పొందిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తుండగా కేంద్రప్రభుత్వం మాత్రం పథకం ప్రారంభమైనా తర్వాత ఇచ్చిన అవకాశమే కాగా మరోసారి రైతులు దరఖాస్తు చేసుకొనేందుకు వీలుకల్పించలేదు. పీఎం కిషాన్ పథకం వర్తింపుకు ఫిబ్రవరి 1, 2019 వరకు పట్టేదారు పాసుబుక్కులు పొందిన రైతులు కాగా ఆతర్వాత కొత్తగా పట్టేదారు పాసుబుక్కులు పొందిన రైతులకు కేంద్రం దరఖాస్తు చేసుకొనేందుకు మరల అవకాశం ఇవ్వలేదు.డివిజన్లో 5వేల4వందల మంది రైతులకు లబ్ధి పట్టేదారు పాసుబుక్కు ఉన్న ప్రతీ రైతుకు ప్రతీ ఎకరానికి రైతుబందు పథకం అమలయ్యేందుకు కేసీఆర్ నిబందనలో రూపొందించగా, పీఎం కిసాన్ పథకం ఒక ఇంట్లో ఎంత మందికి పట్టేదారు పాసుబుక్కు ఉన్న ఒకరికే ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఇదొక్కటే కాకుండా ఇంకా పీఎం కిసాన్ కు కోతలు పెట్టేందుకు అనేక కొర్రీల నిబందనలున్నాయి. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకానికి డివిజన్లో ఫిబ్రవరి 1, 2019 తర్వాత నుంచి ఇప్పటివరకు కొత్తగా భూములు కొనుగోలు చేసి పట్టేదారు పాసుబుక్కు పొందిన రైతులు 5వేల4వందల మంది ఉన్నారు. భూమితో సంబంధం లేకుండా నియమనిబందనలకు లోబడి ఉన్న రైతులకు కేంద్రం పెట్టుబడి సాయం క్రింద ప్రతియేటా ప్రతీ దఫాకు రూ.2వేలచొప్పున మూడు దఫాలుగా అందిస్తుండగా%ా% ఇప్పటివరకు 19దఫాలుగా రైతుల ఖాతాల్లో పీఎం కిషాన్ డబ్బులను కేంద్రం జమచేసింది. డివిజన్లో రైతుబందు (భరోసా) పథకం 56వేల974మంది రైతులు లబ్ధి పొందుతుండగా, పీఎం. కిషాన్. పథకం కేవలం 35వేల 672మంది రైతులకు కేంద్రం వర్తింపజేస్తుంది.నేను రెండేళ్ల క్రితం 35 గుంటల భూమిని గ్రామంలో కొనుగోలు చేశాను. రాష్ట్రం పెట్టుబడి క్రింద ఇచ్చే రైతుబందు (భరోసా) పథకం డబ్బులు ఖాతలో జమఅవుతున్నాయి. పీఎం కిసాన్‌కు అమలుకు కేంద్రం మరోసారి అవకాశమివ్వాలి. కేసీఆర్ రైతుబంధు మాదిరిగా పీఎం కిషాన్ నిరంతర పక్రియ ఉండేలా చూడాలి.రైతుబందు లెక్క పీఎం కిషాన్ పథకం ప్రతీ రైతుకు వర్తింపజేయాలి. మా నాయన వారసత్వంగా నాకు గ్రామంలో కొంత వ్యవసాయభూమి సంక్రమించిం మూడేండ్లు దాటుతోంది. అయిన ఇప్పటివరకు కేంద్రం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదు.



# తెలుగు తల్లి ఫ్లై ఓవర్‌పై ఫొటో

## జర్నలిస్టులను అడ్డుకున్న పోలీసులు



**హైదరాబాద్ :** బీఆర్‌కే భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ విచారిస్తున్న సంగతి తెలిసిందే. ఉదయం 11.30 గంటలకు కేసీఆర్ విచారణ ప్రారంభమైంది. ఇక కేసీఆర్ విచారణకు రావడంతో.. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి.. మీడియా ప్రతినిధులను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పైకి కొంత మంది ఫొటో జర్నలిస్టులు వెళ్లి.. బీఆర్‌కే భవన్ ముందున్న పరిస్థితిని కవరేజ్ చేసేందుకు వెళ్లారు. ఫొటోలు తీస్తుండగా.. ఫ్లై ఓవర్‌పై ఉన్న పోలీసు ఉన్నతాధికారులు, కానిస్టేబుళ్లు.. జర్నలిస్టులను అడ్డుకున్నారు. ఇక్కడ్నుంచి ఫొటోలు తీయొద్దని ఫొటో జర్నలిస్టులను ఆదేశించారు. ఫొటోలు తీస్తే తప్పేంటని జర్నలిస్టులు ప్రశ్నించగా.. వారిపట్ల దురుసుగా ప్రవర్తించారు. పోలీసుల తీరుపై ఫొటో జర్నలిస్టులు మండిపడ్డారు.

# చండీ హోమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**హుస్నాబాద్ టౌన్ :** హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో చండీ హోమం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఎల్లమ్మ జాతర ఉత్సవాల ముగింపులో భాగంగా అమ్మవారికి కట్టిన బాసింగాలను స్థానిక గౌడ కులస్తుల సమక్షంలో ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో ఆలయంలో సమర్పించారు.జాతర ముగింపు బుధవారం కావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడం కనిపించింది. భక్తులు అమ్మవారికి పట్నం వేసి ఒడిబియ్యం, చీరసారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అందరినీ సురక్షితంగా కాపాడాలంటూ అమ్మవారిని వేడుకున్నారు.ఆలయ ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దంపతులు చండీ హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. హుస్నాబాద్, కొత్తకొండ, భద్రకాళి దేవస్థానంకు సంబంధించిన అర్చకులు ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.



# వాల్మీకి స్కామ్ బెల్లారీ ఎంపీ, ఎమ్మెల్యేలపై ఈడీ సోదాలు

**న్యూఢిల్లీ:** కర్నాటకలోని బల్లారి జిల్లాలో ఇవాళ ఈడీ సోదాలు జరిగాయి. వాల్మీకీ స్కామ్‌తో లింకున్న కేసులో తనిఖీలు చేపట్టారు. బల్లారీ ఎంపీ ఈ. తుకారాం, బల్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, కంప్లి ఎమ్మెల్యే జేఎన్ గణేశ్, బల్లారి రూరల్ ఎమ్మెల్యే బీ నాగేంద్ర సన్నిహితుడు గోవర్దన్ రెడ్డి ఇండ్లల్లో ఈడీ సోదాలు చేపట్టింది. కర్నాటక మహర్షి వాల్మీకీ ఎస్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్ అకౌంట్ల నుంచి కోట్ల నిధులను అక్రమ రీతిలో ఫేక్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి .కర్నాటక పోలీసులు, సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీ ల్యాండరింగ్ కేసును నమోదు చేసి విచారణ చేపట్టారు.



వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్‌ను 2006లో ప్రారంభించారు. ఎస్టీ వర్గీయులను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆ సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. వాల్మీకి నిధుల్ని బెల్లారీ నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికల కోసం వాడుకున్నట్లు ఈడీ ఆరోపణ చేసింది.

# 50 నిమిషాల పాటు కొనసాగిన కేసీఆర్ విచారణ

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. కేసీఆర్‌ను 50 నిమిషాల పాటు విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కమిషన్‌కు కేసీఆర్ నివేదిక ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కూడా కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు. కమిషన్ అడిగిన ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సహా నివేదిక సమర్పించారు కేసీఆర్ విచారణ అనంతరం బయటకు వచ్చిన కేసీఆర్ నేరుగా తన కారులో ఎక్కి కూర్చున్నారు. అనంతరం అక్కడున్న పార్టీ శ్రేణులకు కేసీఆర్ అభివాదం చేశారు. కేసీఆర్ కారులోనే హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఇక కేసీఆర్ బయటకు రాగానే జై కేసీఆర్.. జై తెలంగాణ అని పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.ఇక ఉదయం 9.30 గంటల సమయంలో ఎర్రవల్లి నుంచి కేసీఆర్ హైదరాబాద్‌కు బయల్దేరారు. సరిగ్గా ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ మధుసూద నాచారి, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పద్మారావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహమూద్ అలీ బీఆర్‌కే భవన్‌లోకి వెళ్లారు.



# బీఆర్‌కే భవన్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు వేల సంఖ్యలో లాఠీలు

**హైదరాబాద్ :** బీఆర్‌కే భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అటు సచివాలయం వైపు, ఇటు లిబర్టీ వైపు, ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వైపు వేలాది మంది పోలీసులు మోహరించారు. పోలీసులు మోహరించడమే కాదు.. వారి చేతుల్లో వందలాది లాఠీలు ఉన్నాయి. ఇక బీఆర్‌కే భవన్ పరిసర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ దారులను మూసివేయడంతో.. ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఇక కేసీఆర్‌కు మద్దతు తెలిపేందుకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్కే భవన్ వద్దకు తరలివచ్చారు. కేసీఆర్‌కు మద్దతుగా జై కేసీఆర్.. జై తెలంగాణ అని నినాదాలు చేశారు. దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి నినాదాలు చేసి.. రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.మొత్తంగా బీఆర్‌కే భవన్ పరిసరాలు పోలీసులతో మోహరించడంతో.. పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్‌గా ఉద్యోగాలకు వెళ్లే వారికి కూడా ఇబ్బందులు సృష్టిస్తున్నారు పోలీసులు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు.



# ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసిన వారిని.. భయపెడుతున్న టెకీ..

## పక్కా ఆధారాలతో పోలీసులకు పట్టిస్తూ

**హైదరాబాద్ :** రోజురోజుకూ పెరిగిపోతున్న వాహనాల వల్ల ఎన్ని రోడ్లు ఉన్నా సరిపోవడం లేదు. దీంతో ట్రాఫిక్ కష్టాలు ఎక్కువ అవుతున్నాయి. ఈ సమస్యకు తోడు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడేవారు కోకోల్లలు. ఫలితంగా పట్టణవాసులకు ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. ఇలాంటి ఉల్లంఘనలు రోజు చాలా మంది చూస్తున్నా.. ఎవరికి పట్టనట్లు తమ పని తాము చూసుకుంటారు. కానీ కొందరు అలా కాదు. సమాజ స్పృహతో ఎదుటివారికి ఇబ్బంది కాకుండా ఉంటారు. సమాజం కోసం తమకు చేతనైనంత చేస్తారు. అలాంటి కోవకు చెందిన ఓ టెకీ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారి భరతం పడుతున్నాడు. బాడీ కెమెరా ధరించి పక్కా ఆధారాలతో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిని పోలీసులకు పట్టిస్తున్నాడు. దీంతో అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. 25 ఏళ్ల లోకేంద్ర సింగ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. అయితే అతడికి ఓ అలవాటు ఉంది. ప్రతిరోజు అందరూ రెడీ అయ్యి.. ఐడీ కార్డు వేసుకుని ఆఫీసుకు వెళ్తారు. అయితే ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు లోకేంద్ర సింగ్ కూడా అందరిలాగే ఐడీ కార్డుతో పాటు.. బాడీ కెమెరా కూడా ధరిస్తాడు. ఆఫీస్‌కు వెళున్న సమయంలో వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్నారా లేదా అని చెక్ చేస్తాడు. అనంతరం తన కెమెరా ఫుటేజీ చెక్ చేసి.. ఎవరైనా రూల్స్ పాటించకపోతే ఆ ఆధారాలను పోలీసులకు పంపిస్తాడు. ఇలా ఇప్పటివరకు 3000 ఉల్లంఘనలను లోకేంద్ర సింగ్ రిపోర్ట్ చేశాడు.రాంగ్ పార్కింగ్, ప్రమాదకర డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను చిత్రీకరించి ట్రాఫిక్ పోలీసులకు అందిస్తాడు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చిన లోకేంద్ర.. ఇక్కడ ట్రాఫిక్ రూల్స్‌ను చాలా మంది అతిక్రమిస్తుండం గమనించాడు. అందుకే బాడీ కెమెరాతో ట్రాఫిక్ ఉల్లంఘన పాల్పడుతున్నవారి భరతం పడుతున్నాడు.పాఠాశాల రోజుల నుంచే తనకు ట్రాఫిక్ ఎడ్యుకేషన్‌పై ఆసక్తి ఏర్పడిందని తెలిపాడు లోకేంద్ర. “రోడ్ సేఫ్టీలో ట్రాఫిక్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మానవ తప్పిదాల వల్లనే 80 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మన రోడ్లపై సురక్షితమైన వాతావరణం కల్పించాలంటే.. డ్రైవర్లు, పాదచారులు అని తేడాలేకుండా.. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ ఎడ్యుకేషన్ సేఫ్టీ రూల్స్‌ను పాటించాలి.” అని లోకేంద్ర సింగ్ సూచించాడు.పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ పాఠాలు..బాడీ కెమెరాతో మాత్రమే కాకుండా విద్యా సంస్థలను సందర్శించి రోడ్ సేఫ్టీపై అవగాహన పాఠాలు చెబుతుంటానని లోకేంద్ర తెలిపాడు. పిల్లలకు బలమైన సివిక్ సెన్స్ అలవాటు అయ్యేందుకు ఇది సహాయపడుతుందన్నాడు.




# కేసీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు”

**చెన్నూర్ :** కాళేశ్వరం కమిషన్ విచారణ కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా మద్దతుగా చెన్నూరు నుంచి బీఆర్ఎస్ నాయకులు (బుధవారం హైదరాబాద్‌కుతరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎన్ని ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజల బాగు కోసమే తపిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. హైదరాబాద్ కు తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి , మాజీ కౌన్సిలర్ రేవెల్లి మహేష్ ఇతర నాయకులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈవో జమదగ్ని

**కీసర, జూన్ 11 :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కీసర మండల విద్యాధికారి జమదగ్ని తెలిపారు. అందుకు తల్లిదండ్రులందరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్‌కు సహకరించాలని జమదగ్ని కోరారు. కీసర మండలంలోని వన్నీగూడ, కీసర, కీసరదాయరలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాధికారి జమదగ్ని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా మౌళిక వసతి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని, తరగతి గదులతోపాటు క్వాలిటీ ఉపాధ్యాయులున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పిస్తే భవిష్యత్‌లో మంచి ప్రయోజకులు అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ముత్యం, స్వామి, గోపాల్, కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలో బడిబాట..మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 11 : ప్రభుత్వ బడులలో నాణ్యమైన చదువు ఉంటుందని మండల విద్యాధికారి జమదగ్ని పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి, బర్సిగూడ తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని, సర్కార్ బడులలో వసతులను వివరించారు. సర్కార్ బడులలో చేర్పించాలని టీచర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన బస్ పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి : బేజాడి కుమార్

**ఆలేరు టౌన్, జూన్ 11 :** పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధిక శాతం విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలకు రావడానికి ఉపయోగించే బస్సు పాస్ చార్జీలను పెంచి, ఆర్థిక భారం వేయడమంటే విద్యార్థులను విద్యకి దూరం చేయడమే అన్నారు. మహాలక్ష్మి పథకం మహిళ కనబడడం లేదా అని ప్రశ్నించా రు.అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థులపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. పెంచిన బస్సు పాస్ చార్జీలను తక్షణమే తగ్గించి, విద్యార్థుల ందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ డిమాండ్ పేర్కొన్నారు.



# బడిగంటలు మోగే వేళ..సమస్యల గుదిబండ !



నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పద్దాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది.

# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు

## • బిఆర్ఎస్ సత్తా చాటుతుందన్న ధీమా



**కరీంనగర్,జూన్11:** స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇప్పటికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మా÷-రం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరింత ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మేయర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్ఎస్‌ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలలొ కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలొ జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలొ బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళు పోరాడిన తెలంగాణ నేల.. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.


## నేర్పరితనం ఉంటేనే రాణింపు ! (ఆధ్యాత్మికం )

**తిరుమల,జూన్11:** జీవితంలో నేర్పరితనం అవసరం. నేర్పు లేకుంటే మనుగడ సాగించడం కష్టం. ఔషధ సేవనంతో రోగవి ముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకించే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభ పెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది. అలాగని దానికి నేర్పరితనం కూడా అవసరమే.

# ప్రాధాన్యం తగ్గుతున్న గ్రంధాలయులు

## • అందుబాటులో కానరాని పుస్తకాలు

## • ఇంటర్నెట్ సౌకర్యం పెంచాల్సిందే



**విజయవాడ,జూన్11:** రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గు తోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్ చేసి చూస్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచి స్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు సెరుగుతందని అంటు న్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకా లుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి. ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్ర మాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాల యాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు.తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభి మానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథా లయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాల యాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబ డిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)

**అసమర్థ ఇంచార్జ్ డిఈఓ ను సస్పెండ్ చేయాలి.**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ డిమాండ్.**
**డీఈఓ కార్యాలయం వద్ద నిరసన**




**పార్వతీపురం మన్యం జిల్లా : జూన్ 1 1 :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్షరాలతో లక్షలు వ్యాపారం జరుగు తుందని పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులు జేబులు ఖాళీ చేస్తుంటే. ఏఐఎస్ఎఫ్ నాయకులు వెళ్లి అక్రమాలను అడ్డుకొని విద్యాశాఖ అధికారు లకు సమాచారం ఇస్తే విద్యాశాఖ అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదన్నారు. కార్పొరేట్ కబంధహస్తాల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో కొన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తుంటే, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట ఆడుతుంటే, ఇది విద్యాశాఖ అధికారులు ప్రోత్సహించడమేనా అని ప్రశ్నించారు. పేద విద్యార్థుల పక్షాన ఉండవలసిన అధికారులు కార్పొరేట్ కబంధహస్తాల్లో ఉండడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే నిర్లక్ష్యంగా ఉన్న అధికారులును సస్పెండ్ చేయాలిని కోరారు. లేనియెడల సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.

# మద్నూర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట



**మద్నూర్: జూన్ 11,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోనీ ఇంద్ర నగర్ జూన్ 10వ తారీఖు నుండి 17వ తారీకు దాకా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగం గా బుధవారం రోజున సిడిపిఓ, గారి ఆధ్వర్యంలో సెల్ఫీ ఫోటో ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. మెనూలో భాగంగా అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఎగ్ బిర్యానీ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గారితో పాటు ఎంపీడీఓ, సూపర్వైజర్ ,పోషణ అభియాన్ బీసీ, మాజీ ఎంపీటీసీ, మద్నూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సందీప్ కుమార్, అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు, గర్భిణీలు బాలింతలు,తల్లులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు

# కోనాపురం అంగన్వాడి కేంద్రంలో బడిబాట, పోషణ కార్యక్రమం ఏర్పాటు

**-జిల్లా పీడీఓ, నర్సంపేట సీపీడీఓ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో పలు కార్యక్రమాలను ప్రారంభించిన పర్యవేక్షకురాలు రాధ...**
**-అంగన్వాడి కేంద్రంలో వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ ఏర్పాటు...**
**-"అమ్మ మాట-అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి ఆహ్వానం...**



**చెన్నారావుపేట: 11 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం బడి బాట, పోషణ కార్యక్రమాలు నిర్వహిం చారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అలాగే గర్భిణీ స్త్రీలకు వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యాని ఏర్పాటు చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ %ఉ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలుపడంతో బుధవారం వరంగల్ జిల్లా పిల్లల, మహిళల సంక్షేమ ప్రాజెక్టు అభివృద్ధి అధికారి, నర్సంపేట సీపీడీఓ ఆదేశాల మేరకు ఎగ్ బిర్యానీ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందించడం ప్రారంభించారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రాలి గర్భిణీలు చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి ఆహ్వానించారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలో పర్యవేక్షకురాలు రాధ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జన్ను శిరీష, కుంధ, జ్యోతి, రమ, ఆశా వర్కర్, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజు నియామకం



**చెన్నారావుపేట: 11 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలం గాణ రాష్ట్ర కార్యదర్శిగా గోవిందు నాగరాజు ఎన్నికైనట్లు సంఘం సౌత్ చైర్మన్ సయ్యద్ కాజీమ్ అలీ హష్మీ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా గోవింద్ నాగరాజు మాట్లాడుతూ: మానవ హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని, తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామస్తుడు గోవిందు నాగరాజు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం కావడం చాలా సంతోషమని అలాగే గ్రామ ప్రజల తరఫున తనకు కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ సర్పంచ్ రమేష్.ఈ సందర్భంగా నాగరాజుకు మండల ప్రజలు, స్నేహితులతో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

# మద్నూర్ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి:-అదనపు కలెక్టర్ విక్టర్



**మద్నూర్:జూన్11,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం లో భూ భారతి రెవెన్యూ సదస్సు లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సూచించారు. బుధవారం మద్నూర్ మండలం హండె కేలూర్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎండి ముజీబ్, డీటీ శివరామకృష్ణ, ఆస్ఐ శంకర్, రవి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు...

# నూతన ఆర్టీఐ కమిషనర్లను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్



**హైదరాబాద్: జూన్ 11.** :ఉమ్మడి వరంగల్ జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 సొసైటీ సభ్యులు నూతన తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్లు మొహసీనా పర్వీన్, దేశాల భూపాల్ భోరెడ్డి,అయోధ్య రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్ల బోయిన విద్యాసాగర్ మాట్లాడుతూ:..రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరారు.దరఖాస్తు తిరస్కరణపై సెక్షన్ 6(1), పిఐఓలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సహ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్ మాట్లాడుతూ..:త్వరలో వరంగల్ జిల్లాలో సమాచార హక్కు చట్టంపై కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధమైనట్లు కావున ఇట్టి అవగాహన కార్యక్రమాలకు ఆర్టీఐ కమిషనర్లు హాజరై సహ చట్టాలపై వివరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీఐ కమిషనర్లు స్పందిస్తూ రాష్ట్రంలో ఆర్టీఐ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సామాన్యుడికి ఆర్టీఐ చట్టం ఒక వజ్రాయుధమని, క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి సామాన్యుడికి జవాబుదారితంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, రాష్ట్రంలో వివిధ గ్రామీణ ప్రాంతాలలో ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి సామాన్యుడికి వారి హక్కులను తెలియజేస్తూ, ఆర్టీఐ దరఖాస్తులు రాయడంలో, సమాచారం పొందడంలో సహకరిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండీ.షరీఫ్ హనుమకొండ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వరంగల్ జిల్లా స్టూడెంట్ సెక్రటరీ ఎద్దు రాహుల్ పాల్గొన్నారు.

# చౌడేశ్వరిదేవి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న రాజ్ కుమార్ రెడ్డి

**భక్తులకు అన్నదానం చేసిన రాజ్ కుమార్ రెడ్డి, దేవాలయ నిర్వాహకులు**

**నారాయణపేట 11 జూన్** :ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని నారాయణపేట పట్టణం బాపునగర్ లోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చు కోవాలని కోరారు. దేవాలయ ప్రాంగణంలో ప్రతి పౌర్ణమి రోజున భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మేకల రామకృష్ణ, కార్యదర్శి నారాయణ, కోశాధికారి వెంకటస్వామి, సభ్యులు గంప్ప బాలరాజు, దూస నర్సింహులు, మేకల మురళి, వెంకటేష్, రమేష్, సంగ కృష్ణ, ఫౌండేషన్ సభ్యులు గద్దం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, అనిల్, నరసింహ నాయుడు,



రుద్రారెడ్డి, శ్రీనివాస్, కృష్ణ యాదవ్, ఎం.సంతోష్, రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలికల బంగారు భవిష్యత్ కు భరోసా - కస్తూర్బ గాంధీ బాలిక విద్యాలయాలు

**-పదో తరగతి పూర్తి చేసిన బాలికలు ఈ నెల 19 నాటికి కేజీబీవీ విద్యాలయాల్లో అడ్మిషన్లు తీసుకోవాలి - కె.ఫ్లోరెన్స్ వరంగల్ జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని.**

**వరంగల్ జిల్లా:11 జూన్** :వరంగల్ జిల్లాలో పదవ తరగతి పూర్తిచేసిన బాలికలకు కేజీబీవీ విద్యాయల్లో 2025-26వ సంవత్సరంకు గాను అడ్మిషన్ల చివరి ఈనెల 19 నాటికి ముగుస్తుందని వరంగల్ జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని కె.ఫ్లోరెన్స్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: పదవ తరగతి పూర్తయిన బాలికలు కేజీబీవీ విద్యాలయాల్లో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు.కేజీబీవీ విద్యాలయాల్లో మెరుగైన విద్య, హాస్టల్ సదుపాయం, పౌష్టిక ఆహారం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ అందించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు,



క్రీడలు అలాగే పోటీ పరీక్షలు నిర్వహించబడతాయని తెలియ జేశారు. పలు గ్రూపుల వారిక వివరాలను వెల్లడిస్తూ ఇంటర్మీడియట్ ఎంపిసి, బైపీసి చదవాలనుకునే బాలికలు కేజీబీవీ ఖానాపూర్, రాయపర్తి, వర్ధన్నపేట. సిఈసి, ఎంపీహెచ్డబ్ల్యు కేజీబీవీ చెన్నారావుపేట, నల్లబెల్లి, సంగెం, గీసుకొండ. ఏం ఎల్ టి కేజీబీవీ దుగ్గొండి, పర్వతగిరిలో అడ్మిషన్ తీసుకోవాలని వెల్లడించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం తరగతులు, డిజిటల్ తరగతులు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, క్రీడా ప్రాంగణాలు కేజీబీవీ విద్యాలయాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు.నిరంతరం జిల్లా అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, బాలికలకు మెరుగైన విద్య కారణంగా ఉత్తమ ఫలితాలు అందిస్తున్నట్లు, విద్యతో పాటు సాంస్కృతిక కళలు, క్రీడా, కరాటే వంటి శిక్షణలు అందిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయికి బాలికలను ఎంపిక చేస్తున్నట్లు తెలియజేశారు.

# ఒక డైరెక్టర్ స్టోరీ తెలుగు వెబ్ సిరీస్ పోస్టర్ ను ఆవిష్కరించిన రాజ్ కుమార్ రెడ్డి

**ఒక డైరెక్టర్ స్టోరీ తెలుగు వెబ్ సిరీస్ పోస్టర్ ఆవిష్కరణ, స్టేట్ లెవల్ డాన్స్ కాంపిటేషన్స్, అవార్డ్స్-2025 కార్యక్రమానికి హాజరైన రాజ్ కుమార్ రెడ్డి**

**నారాయణపేట 11 జూన్** టీసీడీ డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో ఒక డైరెక్టర్ స్టోరీ తెలుగు వెబ్ సిరీస్ పోస్టర్ ఆవిష్కరణ, స్టేట్ లెవల్ డాన్స్ కాంపిటేషన్స్, అవార్డ్-2025 కార్యక్రమాన్ని బుధవారం వనపర్తి జిల్లా ఆత్మకూరులో నిర్వహించారు. వెబ్ సిరీస్ పోస్టర్ ఆవిష్కరణ, స్టేట్ లెవల్ డాన్స్ కాంపిటేషన్స్, అవార్డ్-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఒక డైరెక్టర్ స్టోరీ తెలుగు వెబ్ సిరీస్ పోస్టర్ ను రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డైరెక్టర్ దేవ మాస్టర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న ఒక డైరెక్టర్ స్టోరీ తెలుగు వెబ్ సిరీస్ ప్రజల ఆదరణ పొంది మంచి పేరు, ప్రతిష్టలు సాధించాలని సూచించారు. అనంతరం పలువురు చిన్నారులు, జబర్దస్త్ టీమ్ సభ్యులు వివిధ రకాల డాన్సులు, ప్రదర్శనలు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు శాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ రవి, డైరెక్టర్,కొరియోగ్రాఫర్ దేవ మాస్టర్, మాస్టర్లు చిన్న, శ్రీనివాస్, కెమెరామెన్, నిర్మాత అంజాజీ, జబర్దస్త్ టీమ్ అదుర్స్ ఆనంద్, నాగతేజ, లండన్ రమేష్, ఫౌండేషన్ సభ్యులు గద్దం తిప్పన్న,



హన్మంతు ముదిరాజ్, రాఘవేందర్ గౌడ్, జె.కె.అనిల్, శివరాజ్, నర్సింహనాయుడు, శ్రీనివాస్, కృష్ణయాదవ్, రాజు, డాన్స్ మాస్టర్లు,డాన్స్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోలేటి లో గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ కు సన్మానం

**కొమురం భీమ్, రెబ్బెన : జూన్ 11.**:సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో-కన్వీనర్ దుర్గం రవీందర్, సామాజిక కార్యకర్త దాసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కొండగుర్ల కమలాకర్ కు గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా బుధవారం గోలేటి గ్రామంలో కమలాకర్ ను శాలువతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 లో సామాజిక కార్యక్రమాలు చేయడంతో అత్యున్నత గౌరవ డాక్టరేట్ వచ్చిందని అన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుందని



అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు పురరి సాయి, పర్వతి సాయి, బాలు నాయక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక....



**కల్వకుర్తి:జూన్ 11** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన పదధికారులను కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎంపిక చేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఎరుకలి అఖిలేష్ గౌడ్, బోడ పావని, మొగిలి పార్వతి, కొల్లూరి శ్రీధర్,జనరల్ సెక్రెటరీలుగా నాప శివ,పెద్దారి పర్వతాలు,సెక్రటరీలుగా నరెడ్ల శ్వేతరెడ్డి,నీరు కంటి మంజుల గౌడ్, వసంత కిరణ్ కుమార్, తగుల వెంకటేష్ యాదవ్, కోశాధికారిగా ఎంకియార్ లక్ష్మీనరసింహ,కార్యవర్గ సభ్యులుగా 34 మంది ఎన్నికయినట్లు కల్వకుర్తి మున్సిపాలిటీ బిజెపి సంస్థగత ఎన్నికల అధికారి సూర్య కృష్ణ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి బీజేపీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్,నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి బోడ నరసింహ గుండోజు గంగాధర్, కుడుముల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## సమష్టిగా కాంగ్రెస్ పార్టీ ముందు కు తీసుకెళ్తాము టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి : జూన్ 11** టీపీసీసీ పార్టీ బలోపేతం దిశగా అందరిని కలుపుకుని సమష్టిగా ముందుకు వెళ్తామని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన నివాసం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన పదవిని న్యాయం చేస్తానన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్?లో చేరిన మొదటి వ్యక్తిని తానేనని తెలిపారు. ఎన్నికల అనంతరం మున్సిపల్ చైర్మన్?గా, ప్రస్తుతం టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా పార్టీ తనకు సముచిత స్థానం ఇచ్చిందన్నారు. పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, పార్టీ లైన్ దాటి పోయేది లేదని స్పష్టం చేశారు. తనకు టీపీసీసీ సెక్రెటరీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అమ్మ మాట అంగన్వాడీ బాట



**కల్వకుర్తి:జూన్ 11** అంగన్వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 3 నుంచి 5 ఏళ్ల లోపు ఉన్న చిన్నారులందరూ కేంద్రాల లో చేరేలా అవగాహన కల్పించనున్నారు..కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో, తల్లిదండ్రుల తో కలిసి పుర వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. 3 నుండి 5 ఏళ్ల వయసున్న పిల్లలు కేంద్రాలలో చేరేలాగా తల్లిదండ్రులకు కేంద్రాలలో పిల్లలను చేర్పించే విధంగా అవగాహన కల్పించారు. అవసరమైన అంగన్వాడీ బాట పేరుతో ఆరు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అంగన్వాడీ టీచర్ అలివేలు తెలిపారు.కార్యక్రమంలో టీచర్ సుజనమ్మ, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఏరువాక పౌర్ణమి కార్యక్రమం..

**పొలాన్ని దున్నిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్.**



**పార్వతీపురం** మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం దత్తివలస గ్రామంలో ఏరు వాక పౌర్ణమి కార్యక్రమం లో మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ సాంప్రదాయ వస్త్రధారణ లో పంచికట్టి, స్వయంగా నాగలిపట్టి పంట పొలాన్ని దున్ని ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు. తదన అనంతరం రైతులకు సబ్సిడీ ద్వారా అందించే విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యవసాయ బావిలో దూకి మహిళా మృతి....






**కొటాల:జూన్ 11**,కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని మొగడ్ దగడ్ గ్రామంలో వ్యవసాయ బావిలో దూకి మహిళా మృతి చెందింది.స్థానిక ఎస్ ఐ గుంపుల విజయ్ తెలిపిన వివరాల ప్రకారం ఉద్వేత కమలాబాయి ( 67 ) వ్యవసాయ పనులు చేస్తూ మద్యానికి బానిసై గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకింది మత్తులో ఉండి మునిగిపోవడంతో మృతి చెందింది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కౌటాల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.సీఐ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు....



**కల్వకుర్తి:జూన్ 11**
కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని వారకొండ,గోకారం,కమాల్ పూర్ గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై మహబూబ్‌నగర్ ఎన్ఫోర్స్మెంట్, కల్వకుర్తి ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు..సారా అమ్ముతున్న వారిపై దాడులు చేసి 400 లీటర్ల బెల్లం పాకం,10 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసి, ఒక కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు..అయితే చారకొండ మండలం లో కొంతమంది గీత కార్మికులు సారా తయారీకి పాల్పడుతున్నట్లు నమ్మదగిన సమాచారం ఉందని, దాడులు నిర్వహించినప్పుడు దొరికితే ఆ గీత కార్మికుల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి,ఎస్సై నాగరాజు,సిబ్బంది దుద్యా,మహేష్,జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వరల్డ్ మహిళా కాన్ఫరెన్స్ కి హాజరైన కట్టమూరు సంధ్యారాణి...





**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు జూన్ 11**,పుట్టపర్తి లో జరిగిన వరల్డ్ మహిళా కాన్ఫరెన్స్ వారం రోజుల పాటు నిర్వహించారు.పార్వతీపురం మన్యం జిల్లా నుండి సాలూరు శ్రీ సత్యసాయి సేవా సమితి తరపున మన్యం జిల్లా నుండి కేవలం కట్టమూరు సంధ్యారాణి మాత్రమే పాల్గొనడం జరిగింది. దేశం లో పలు రాష్ట్రాల మహిళలు, విదేశాల నుండి అధిక సంఖ్య లో మహిళలు సైతం పాల్గొని మన సనాతన ధర్మాన్ని మన వేదాలను గౌరవిస్తూ భారత దేశానికి దేశానికి మహోన్నతమైన ఆధ్యాత్మికమైన గౌరవాన్ని ఇచ్చారు.

# ఘనంగా ఏరువాక సంబరాలు



**జోగులాంబ గద్వాల .**
**అలంపూర్ జూన్ 10**
రైతులకు అతి ముఖ్యమైన పండుగ ఏరువాక. తమ జీవనాన్ని మెరుగుపరుచు కునేందుకు వ్యవసాయాన్ని అనాదిగా చేస్తూ వస్తున్న .అన్నదాతలు ఏరువాక పున్నమి నుంచి వ్యవసాయ పనులను ప్రారంభించడం సంప్రదాయకంగా వస్తుంది. ఇందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో పెద్ద ఎత్తున ఏరువాక పండుగను రైతులు చేపట్టి సంబరాలు చేసుకున్నారు. కాడెద్దులకు రంగులు పూసి టెంకాయలు కొట్టి పొలాలలో పనులు ప్రారంభించే కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా పెద్ద ఎత్తున రైతులు ఏరువక సంబరాలు జరుపుకున్నారు.

# మీడియా సమావేశం నిర్వహించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి

**కామారెడ్డి :జూన్ 11** :కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరు పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా పదవులు వస్తాయి.ఈరోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి రావడం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చొరవ వల్లే.ఈ బాధ్యతలు అప్పగించిన ఎఐసిసి పెద్దలకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇంచార్జ్ మంత్రి



జూపల్లి జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ కి ప్రత్యేకంగా షబ్బీర్ అలీ కి ధన్యవాదాలు.నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు రాబోయే రోజుల్లో షబ్బీర్ అలీ సూచన మేరకు పార్టీ బలోపేతం కోసం పనిచేస్తాను. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.సుతారి రమేష్.నౌసిలాల్ నాయక్. అనంతరెడ్డి.యాదవ రెడ్డి. తిరుమల గౌడ్.ఐరేనీ సందీప్. బల్యాల సుదర్శన్. గోనె శీను.చాట్ల రాజేశ్వర్.పుట్నాల శ్రీనివాస్ యాదవ్. పంపరి లక్ష్మణ్.కిరణ్. మధు. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఆలోచనను విరమించుకోవాలి

**బస్ టికెట్ మరియు బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలి ఏబివిపి**

**నారాయణపేట జిల్లా, మక్తల్ : జూన్ 11** :విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఆలోచనలను తక్షణమే విరమించు కోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది.ఈ మేరకు ఎబివిపి నాయకులు మక్తల్ పట్టణంలో ముఖ్యకార్యకర్తలతో ప్రెస్ మీట్ ( విలేకర్ల సమావేశం ) నిర్వహించారు..ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా రవాణా లో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీల ధరలు అధికంగా ఉన్నాయని గుర్తు చేశారు. మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమేనని అభిప్రాయపడ్డారు. మహిళలకు ఉచిత బస్ కారణంగా సరిపడ బస్సులు లేకుండా విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సరిపడ బస్సులు నడపడం చేతకాని అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అవుతున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులు ఎక్కువ ప్రయాణించే మార్గాల్లో బస్సుల సంఖ్యను పెంచాలని ఏబీవీపీ గతంలో డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం స్పందిం చలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేసేందుకు విద్యార్థులపై భారం మోపుతోందని ఆరోపించారు. అధికారులు బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు సందీప్



,నవీన్,నాని,నిహాల్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఏరియా ఆసుపత్రులలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి సిపిఎం డిమాండ్

**పార్వతీపురం మన్యం జిల్లా: జూన్ 11:** పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు కి జిల్లాలో నెలకొన్న వైద్య, ఆరోగ్య కేంద్రాలలో సమస్యలు, మౌలిక వసతుల కల్పన, పెరుగుతున్న రోగులకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతి ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు ఆధ్వర్యంలో డిఎం, ఓహెచ్ గారికి వినతిపత్రం సమర్పించి సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభ మైనందున గిరిజన ప్రాంతాలలో మలేరియా, డెంగీ, టైఫాయిడ్ జ్వరాలు ఉధృతం అయ్యాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏరియా ఆసుపత్రి జిల్లా ఆసుపత్రులకు రోగుల తాకిడి పెరిగిందని, పెరిగిన అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు లేవని తమ పరిశీలనలో తెలిసిందని తెలిపారు,. మన్యం జిల్లాలో ప్రజల ప్రధానంగా ప్రభుత్వ వైద్యం పైనే ఆధార పడుతున్నారని,



నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన తక్షణమే బెడ్స్ ఏర్పాటు చేయాలని సరిపడినన్నీ మందులు నిల్వ ఉంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా కొమరాడ మండలం గంగురేగవలస లో క్యాన్సర్ ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు తెలిసిందని ,దీనిపై సమగ్రమైన దర్యాప్తు చేయాలని కోరారు. గరుగుబిల్లి మండలం లో పెద్దూరు, జియ్యమ్మ వలస మండలం లో గడసింగపురం గ్రామాలలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందనీ దీనిపై వైద్య ఆరోగ్యశాఖ తక్షణమే ప్రత్యేక బృందాల ద్వారా పరిశీలనచేసి నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు.దీనికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కరరావు స్పందిస్తూ ఈ సమస్యలన్నింటిపై సమగ్రమైన పరిశీలన చేయిస్తానని, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఇందిర, జిల్లా కమిటీ సభ్యులు బి వి రమణ, గొర్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు...

# ఈ ఏడాదైనా... విద్యార్థుల మరణాలు లేకుండా చూడండి...

**వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య భద్రత కల్పించాలి.**
**పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.**
**విద్యార్థులు ప్రయాణించే ఆటోలు, బస్సులపై తగు చర్యలు చేపట్టాలి.**
**వసతి గృహాలలో మెనూ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సూచి శుభ్రతతో ఉండేలా చూడాలి.**
**ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకుల**

**పార్వతీపురం మన్యం జిల్లా: జూన్ 11,** పార్వతీ పురం మన్యం జిల్లాలో ఈ ఏడాదైనా విద్యార్థుల మరణాలు లేకుండా తగుచర్యలు చేపట్టాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జి బత్తిన మోహన్ రావు, ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, నియోజకవర్గ చైర్మన్ సిరిసిపిల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇన్చార్జి గేదెల రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ.గురువారం నుండి విద్యా సంవత్సరం మొదలు కానందన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులు రోగాల సీజన్లో అనారోగ్యానికి గురికావడం సాధారణంగా జరుగుతోందన్నారు. వారిలో కొంతమంది మృత్యువాత పడే సంఘటనలు కూడా జిల్లాలో ప్రతి ఏటా నమోదు అవుతున్నాయన్నారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, పచ్చకామెర్లు, పాము కాట్లు తదితరు వాటి వల్ల చదువు కోసం వచ్చిన విద్యార్థులు తన నూరేళ్ల జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ముందస్తుగా చర్యలు తీసుకోక పోవడమే కారణం అన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, వసతి గృహాలకు తలుపులు కిటికీలు సక్రమంగా లేకపోవడం తదితరి వాటి వలన ఆయా విపత్తులు విద్యార్థులకు వచ్చి పడుతున్నాయన్నారు. ఈ ఏడాదైనా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఉన్నతాధికారులు మొక్కుబడి సమీక్షలు పక్కనపెట్టి విరివిగా క్షేత్ర పర్యటనలు చేయాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను వేధిస్తున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉన్న పలు ఆరోపణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి వసతిగృహం లో ను ఏ.ఎన్. ఎం. ను నియమించి వైద్య సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా



మెనూ సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజనం సుచి, శుభ్రత ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, పుస్తకాలు, ఉపాధ్యాయులు ఉండేలా చూడాలన్నారు. అలాగే జిల్లాలో విద్యార్థుల ప్రయాణించే ఆటోలు, బస్సుల ఫిట్నెస్, ఓవర్ లోడు తదితర వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలన్నారు. విద్యా సంవత్సరం మొత్తం విద్యార్థులకు జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిన్న పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన మొదటి బాధ్యత తల్లితండ్రులదే

## పోలీస్ ప్రజా భరోసా హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు

**సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ : జూన్ 11,** :ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ సిఐ చరమంధ రాజు మండల కేంద్రంలోనీ యాత్తవాకిళ్ళ గ్రామం లో సైబర్ నేరాలపైన, అన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. స్పీ కె. నరసింహ ఐపీస్ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండడానికే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసినారు. – ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉందన్నారు.– గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు.– గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు.– మన గ్రామ వాతావరణం మన పిల్లల, యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.– సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుంది.– పెద్దలను చూసి యువత అదే మార్గంలో నడుస్తుంది.– సమస్యలు సృష్టిస్తారు, గొడవలు పాల్పడతారు అని ఒక వ్యక్తిపై రౌడీ షీటర్, సస్పెక్ట్ షీటర్ గా పోలీసు రికార్డ్ లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుంది.– ఎలాంటి అల్లర్లు జరిగిన, ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తాము.– మీ ఇంటికి ఎన్నికల సమయంలో, ఇతర అత్యవసర సమయంలో పోలీసు వారు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు అంటే మీకు చెడు పేరు వస్తుంది.– యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, వీసా




పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.– మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 8712686052 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది.– ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దు.– సైబర్ మోసానికి గురి అయితే టోల్ ఫ్రీ



నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయవచ్చు.– బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు.– రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి,మద్యం తాగి వాహనాలు నడపవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు. –గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామం లోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.– గ్రామంలో ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయవద్దు. పీడీఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దు.– పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలి.– శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు.– ఈ కార్యక్రమం లో మట్టంపల్లిఎస్ఐ బాబు, సిబ్బంది లకావత్ శ్రీను,నాగరాజు,లక్ష్మయ్య,శ్రీనివాస్,అంజి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సచివాలయంలో కిషోర్ బాలికల అభివృద్ధి వివరణ



**అడ్డతీగల :12.**అల్లూరు జిల్లా అడ్డతీగల మండలం ఏలవరం సచి వాలయంలో కిషోర్ బాలికల కోసం, శారీ రక అభివృద్ధి మానసిక అభివృద్ధి కోసం వివరించడం జరిగినది.అలాగే చిన్న వయసులో పెళ్లి చేసుకోవడంవలన జరిగే అనర్థాల కోసం చిన్న వయసులో పెళ్లి చేసుకుని ప్రెగ్నెన్సీ తో ఎదుర్కొనే సమస్యలు అనర్థాల కోసం సమావేశంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెచ్ వి, మాట్లాడటం జరిగినది.ఈ సమావేశంలో, ఆశ వర్కర్స్, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, ఈ సమావేశంలో హాజరైనారు

## కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ



**కర్నూలు :** కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారిని కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు కర్నూలు ప్రభుత్వ అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బుధ వారం ఇంచార్జ్ మంత్రి గారికి ఎస్పీ పూల మొక్కను అందజేశారు.

## రోడ్డు నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి



**కర్నూలు :**కల్లూరు మండలం తడకనపల్లె గ్రామం లో రూ.678.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ. 141 లక్షల రూపాయల వ్యయంతోకర్నూలు అనుగొండ రోడ్డు నుండి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డు, రూ. 2250.00 లక్షలు అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా వెడల్పు చేసి నిర్మించిన నన్నూరు - చిన్నటేకూరు - కె.నాగలాపురం - గూడూరు - సి. బెలగళ్ - ఎమ్మిగనూరు రోడ్ ప్రారంభం, రూ.40 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ హెచ్ 40 నుండి నన్నూరు ఎస్సీ కాలనీ చర్చి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు గారు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గారు,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు

## ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధి వైపుకు అడుగులేస్తున్నాం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి







**అనంతపురం 11:**2కోట్ల రూపాయలతో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటికోటి రూపాయల నిధులతో 80ఫీట్ రోడ్డులో అయ్యప్ప సామి ఆలయం వరకు రోడ్డు నిర్మాణం 50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రుద్రంపేట పంచాయతీ పరిధిలోసవేరా ఆసుపత్రి వద్ద సీసీరోడ్డు నిర్మాణం భైరవనగర్ ఎక్స్ టెన్షన్ లో 50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణంఎమ్మెల్యేకుఅడుగడుగునా ఘన స్వాగతంపలికారు గత ఐదేళ్లలో ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదని బటన్ నొక్కి సంక్షేమ అందిస్తున్నామని ప్రజలను మభ్యపెట్టారని ఈ ఏడాది కాలం లోనే 36వేల కిలోమీటర్ల రోడ్లు వేశామని ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతపురంలో ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీలు నిర్మించాంఇంటింటికి కుళాయి కనెక్షన్లు అందించే కార్యక్రమాన్ని మొదలు పెట్టాం 16ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ పూర్తయింది.. అది త్వరలోనే ప్రారంభిస్తాంమున్సిపల్ నిధులతో 50 కోట్లతో రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాంగత ఐదేళ్లలో పార్కులను అధ్వానంగా మార్చారువాటిని పూర్తిగా మార్చి వేస్తున్నాంలిసూర్య ఘర్ పేరుతో సోలార్ పవర్ అందించే ఏర్పాట్లు చేస్తున్నాం ఎమ్మెల్యేఇంకా నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నా మని ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచంలోనే అభివృద్ధి రోల్ మోడల్ గా మారుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు

## తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్మికులకు సరుకులు పంపిణీ



**అనంతపురం 11** బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ గ్రామంలో పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న ఇటీవల మరణించిన పవన్ కుమార్, పక్షపాతంతో ఉన్న నల్లప్ప అపెండిక్స్ ఆపరేషన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఎర్నాగయ్య , క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తాడిపత్రి సూరమ్మ, చింతామణి వెంకటలక్ష్మి లకు ఒక్కొక్కరికి వంద కేజీల బియ్యం రెండు వేల ఐదు వందలు అంగడి సరుకులు, కూరగాయలు, ఆకుకూరలు, ఖర్చుల కోసం వెయ్యి రూపాయలుపంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ అలాగే సిఐటియు అనుబంధ సంఘాల నుండి ఇందిరా గాంధీ నగర్ కాలనీ లో ఉన్న దాతల నుండి సేకరించిన బియ్యాన్ని సరుకులను బాధిత కుటుంబాలకి ఖర్చులకోసం ఇవ్వడం జరిగింది. రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్న అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఈ ఐదుగురు కుటుంబాలకి మానవతా సహాయంగా ఇవ్వడం జరిగిందని పేదలు అనారోగ్యాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురై రోజువారి జీవనానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి వారికి కాలనీలోని కొద్ది మంది దాతలు ఆపో హమాలీ భవన నిర్మాణం అంగన్వాడీ రైతు వ్యవసాయకూలీ సంఘాల సహకారంతో సాయం చేయడం జరిగిందని పేదోడికి తమ పరిధిలో చేయగలిగినసహాయాన్నిఅందించారన్నారుఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ పార్వతి కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి శివారెడ్డి రైతు సంఘం నాయకులు ఆర్ కుల్లాయప్ప సిఐటియు మండల కార్యదర్శి సి నాగేంద్ర గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఎర్ర కొండప్ప సుబ్రహ్మణ్యం నాగరాజు బాలప్ప నాగేంద్ర వెంకటమ్మ లక్ష్మీదేవి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**ఆర్ఓబి నిర్మాణ పనుల సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి....**



**కమలాపూర్ :** మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణ పనులను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు పూర్తి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం రోజున కమలాపూర్ మండల బిజెపి శ్రేణులతో కలిసి ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులను పరిశీలించారు. రైల్వే అధికారులు, ఆర్ఓబి నిర్మాణ సంబంధిత కాంట్రాక్టర్ తో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని విషయంపై వాకబు చేశారు. దాదాపు 10 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనుల జాప్యం వల్ల ప్రజలంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. సుమారు 70కోట్ల నిధులు ఆర్ఓబి నిర్మాణ కోసం కేటాయించిన పనులు ఇన్నేళ్లుగా మందకొడిగా కొనసాగుతూ వచ్చాయన్నారు. ఇటీవల అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనుల అలసత్వంపై సంబంధిత రైల్వే అధికారుల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సెలరోజుల్లోపు ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే జెసిబితో తానే కూల్చి వేస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరించడంతో ప్రస్తుతం ఆర్ఓబి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రైల్వే అధికారుల అశ్రద్ధ కాంట్రాక్టర్ అలసత్వం కారణంగా ఇన్నేళ్లుగా ఆర్ఓబి నిర్మాణ పనులు ముందుకు కొనసాగలేదని తెలిపారు. ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ ఇక్కడి ప్రజల కు ఎంతో ఉపయోగకరమని,ప్రయాణకష్టాలు, ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో రైల్వే గేటు వద్ద వేచి ఉండే సమయం తగ్గి , ప్రమాదాలు నివారించే పరిస్థితి ఉండడంతోపాటుఈ ప్రాంతం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లతోపాటు, స్థానికులకు , ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా, సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు రైల్వే ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనుల పట్ల అశ్రద్ధ వహించకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధి కాంట్రాక్టర్, రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మున్సిపల్ డివిజన్లను శాస్త్రీయంగా పునర్విభజించండి

**26,28,34,36,43,44,45,47,54 డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియలో లోటుపాట్లను సరిదిద్దండి**

**ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన ఎంఐఎం నేత గులాం అష్రఫ్**

**కరీంనగర్, జూన్ 11:-**మున్సిపల్ డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని,ఈ ప్రక్రియలో చాలావరకు లోటు పాట్లు చోటు చేసుకున్నాయని వాటిని తక్షణమే సరిదిద్దేలా చొరవ తీసుకోవాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బుధవారం ఆర్డీఓ మహేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, ఆమె ఆదేశాల మేరకు ఆర్డీఓకు ఎంఐఎం పార్టీ పక్షాన తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆర్డీఓకు ఈవినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. డివిజన్ల పునర్విభజన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో, చాలావరకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు అధికారుల అవగాహన లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీ డివిజన్లలో దళితులు, ముస్లింల ఓట్లను ఒక డివిజన్ తో మరొక డివిజన్ కు, సంబంధం లేకుండా ఇండ్లను కలిపేశారని మండిపడ్డారు. దళితులు ముస్లింలు,కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో కొందరు లోపభూయిష్టంగా అధికారులు కుట్రలు పన్నుతున్నారని అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం సమంజసం కాదన్నారు. ఎవరి కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్టు తమ అనుమానాలకు ఈ అంశాన్ని పరిశీలిస్తే బలం చేకూరుస్తోందని దుయ్యబట్టారు. 26,28, 34, 36, 54, 45, 47, 43, 44 డివిజన్లను ఏ ప్రాతిపదికన ముక్కలు చేశారని, ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న ఆలోచన విధానం అమలు చేయడంలో ఏఅధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూసాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని డివిజన్ కు కలపడం వెనుక ఎవరికి లబ్ధి చేకూర్చే ఉద్దేశం తప్ప మరొకటి లేదన్నారు.



డివిజన్ల పునర్విభజనపై హైకమాండ్ ఆదేశాలతో అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే తమ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి పలు అభ్యంతరాలను మునిసిపల్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ లను కలుస్తామని, డివిజన్ల పునర్విభజన పై జరిగిన లోటుపాట్లను వివరిస్తామని, తమ డివిజన్లకు సంబంధించిన అభ్యంతరాలను, పూర్వపరాలను వెల్లడించి, వినతి పత్రాలను అందజేస్తామన్నారు.

## మెగా జాబ్ మేళా కి విశేష స్పందన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**అనంతపురం 11** బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గురుకుల పాఠశాల నందు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్%ఓసీడాప్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీమెగా జాబ్ మేళా లో నియోజకవర్గం నుండి కాక వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న యువతి యువకు లు జాబ్ మేళా లో దాదాపు 50 పైగా కంపెనీ లు18000 వేల జీతం నుండి లక్ష రూపాయల జీతం ఆఫర్ చేసే పాల్గొన్న కంపెనీ లుఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన యువతి యువకులకు ఆఫర్ లెటర్ అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీగత ఐదు సంవత్సరాలు రాష్ట్రం నుండి పెట్టుబడులు పెట్టే కంపెనీ లు రాష్ట్రం నుండి వెళ్లిపోయాయని కూటమి ప్రభుత్వ%ం% వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ది



దిశగా పెట్టుబడులు పెట్టి కంపెనీ లు వస్తున్నాయని కంపెనీ లు రావడంతో నిరుద్యోగ యువతీ యువతకు ఉద్యోగాలు సాధించడానికి మెండుగా అవకాశాలు ఉన్నాయని వచ్చే నెల కూడా జాబ్ మేళా నిర్వహిస్తామని ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయి ఉద్యోగం సాధించిన యువతీ యువకులు ఎమ్మెల్యే బండారు



శ్రావణి శ్రీ కి ధన్యవాదాలు తెలిపారునిరుద్యోగ యువతీ యువకులు నిరుత్సాహ పడకుండా ఒక కంపెనీ కాకుంటే మరొక కంపెనీ లో ట్రై చేసి ఉద్యోగం సాధించాలన్నారురాష్ట్ర అభివృద్ధివెంటాలంటేఒకముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏడీసీసీ చైర్మన్ ముంటి మధుగు కేశవరెడ్డి జిల్లా టిడిపి నాయకులు పాల్గొన్నారు

## వెన్నుపోటు దినం సక్సెస్ కూటమి ప్రభుత్వానికి వణుకు

**కుటమీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మీడియాపై దాడులు**

**రాష్ట్రంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేదు**

**వైయస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి జూన్,11**వెన్నుపోటు దినం సక్సెస్ - ప్రజల్ని డైవర్ట్ చేయాలి అని కూటమి ప్రభుత్వం కుట్ర వైయస్ ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పరిపాలన ఎదురించకపోవడంతో ఇది మాజరా చంద్రబాబు తీస్తున్న నిద్ర వ్యవస్థలో చంద్రబాబు ప్రభుత్వం ఇవన్నీటిని డైవర్షన్ చేయడానికి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్న చంద్రబాబు జూన్ 12 అమ్మ కు వందనం ఇవ్వలేరు - డైవర్ట్ చేయాలి అన్నదాత సుఖీభవ ఇవ్వలేరు- డైవర్ట్ చేయాలి.. విద్యార్థులకు ఫీజు మెంట్ ఇవ్వాలి ఇవ్వలేదు డైవర్షన్ చేయాలి నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలి ఇవ్వలేదు డైవర్షన్ చేయాలి.. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వాలి ఇవ్వలేదు డైవర్షన్ చేయాలి..మహిళలకు ఉచిత బస్సు ఇవ్వాలి ఇవ్వలేదు డైవర్షన్ చేయాలి...బీసీలకు 45 సంవత్సరాలకే పింఛన్ ఈవాలి ఇవ్వలేదు డైవర్షన్ చేయాలి.. రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలి కల్పించలేదు డైవర్షన్ చేయాలి..పొగాకు మద్దతు ధర ఇవ్వలేరు - డైవర్ట్ చేయాలి జగన్ లక్షల కోట్లు దోచేశారు జగ్గిగారు ఆధారాలు అడిగితే లేవు డైవర్షన్ చేయాలి.. జగన్ బాబాయిని చంపేశారు కోర్టు ఆధారాలు అడిగితే లేవు డైవర్షన్ చేయాలి...జగన్ లిక్కర్ స్కామ్ లో వేల కోట్లు దోచేశారు జడ్జి గారు ఆధారాలు అడిగితే లేవు డైవర్షన్ చేయాలి... తిరుమల లడ్డులో కల్తీ జరిగింది కోర్టు ఆధారాలు అడిగితే లేవు డైవర్షన్ చేయాలి జగన్ లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారు ఆధారాలు అడిగితే లేవు డైవర్షన్ చేయాలి అమరావతి గ్రాఫిక్స్ తప్ప వాస్తవం ఏమి లేదు - డైవర్ట్ చేయాలి సంపద సృష్టి లేదు అప్పులే అప్పులు - డైవర్ట్ చేయాలి.. సాక్షి ఒక్కటే ప్రభుత్వం ను ప్రశ్నిస్తుంది - డైవర్ట్ చేయాలి ఇది తెలుసుకోలేనంత అమాయకులుగా ప్రజలు లేరు... ఇలా ఎంతకాలం డైవర్షన్ చేస్తే ప్రజలను తప్పుదాబా పట్టిస్తారు చంద్రబాబు గారు మీరు చేస్తున్న పరిపాలన రావణ కాష్టం కన్నా గోరంగా ఉన్నది ప్రపంచ దేశంలో ఏ రాష్ట్రము ఇన్ని ఘోరాలు చూసి ఉండదు ఆడబిడ్డల చిన్నపిల్లలు అని తేడాలేకుండా మానప్రాణాలు తీస్తున్నారు ఒక మహిళ హోం మినిస్టర్ గా ఉండి ఆంధ్ర రాష్ట్రానికి ఏమటుకు మహిళలకు రక్షణ కల్పిస్తున్నది చంద్రబాబు గారు ప్రశ్నిస్తాను అన్న పవన్ కళ్యాణ్ మటుమాయం. మీరిచ్చిన హామీలు నెరవేర్చ



కపోగా అవి అడుగుతున్న సాక్షి మీడియాపై దాడులు చేయిస్తూ పోలీస్ వ్యవస్థను తప్పుదోవ పట్టించి మీకు అనుకూలంగా మలు చుకొని సోషల్ మీడియా పైన సాక్షి దినపత్రిక కార్యాలయాల పైన దాడులు చేస్తూ ప్రశ్నించే నోరు మూయించాలని అనుకోవడం మీ అవి వివేకం ప్రజలు మీరు చేస్తున్న తప్పులన్నీ గమనిస్తూ ఉన్నారు తగిన సమయంలో మీకు తప్పకుండా బుద్ధి చెబుతారు ఇకనైనా రాష్ట్రంలో మహిళలపై దాడులను అరికట్టి చిన్నపిల్లలను మానప్రాణాలు తీస్తున్న వారిని కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని కోరుకుంటున్నాను అని వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు గువ్వల బుచ్చిబాబు హజ్రత్ ఖాదరవల్లి పాల్గొన్నారు...

## వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి.. రైతన్నల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి..

**ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**అన్నమయ్య రాయచోటి జూన్ 11** జ్యేష్ట మాస శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకునే ఏరువాక పౌర్ణమి పండుగ రైతు జీవితానికి ప్రత్యేకంగా నిలుస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పశు సంపదే దైవత్వం. పనిని పూజించడమే సంస్కృతి. ఎద్దులు, నాగలిని పూజించి, తొలిసారిగా దుక్కి దున్నే పవిత్ర దినమే ఏరువాక పౌర్ణమి అని చెప్పారు.రోహిణి కార్తె ముగిసి, మృగశిర కార్తె వచ్చే రైతన్నల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని, వర్ష బుతువు ఆరంభానికి సూచికగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు.ఏరువాక పౌర్ణమి కేవలం వ్యవసాయ ప్రారంభమే కాదు, ప్రకృతి పట్ల రైతుల ఆరాధనకు నిదర్శనమన్నారు.యూరప్ దేశాల్లోనూ 'మే పొల్' అనే పేరుతో పంటల ప్రారంభ వేడుకలు జరుపుకోవడం మన సంస్కృతికి అంతర్జాతీయ గుర్తింపు చాటుతుందని పేర్కొన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసిందని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్



మోహన్ రెడ్డి రైతు పక్షపాతిగా ఖ్యాతి గడించారని ఆయన గుర్తు చేశారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలి.దేశం సుభిక్షంగా ఉండాలని,రైతుల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రైతన్నలకు, ప్రజలకు ఆయన హృదయపూర్వకంగా ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. జగన్ హయాంలో రాయచోటి నియోజక వర్గం లోని రైతులకు జరిగిన లబ్ధి: ?వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద ఐదేళ్లలో రాయచోటి నియోజక వర్గంలోని రైతులు పొందిన లబ్ధి: రూ రూ 274 కోట్లు.?2020-2021 సంవత్సరాల లో తుపాను ప్రభావంతో రాయచోటి నియోజక వర్గంలో పంటల నష్ట పరిహార లబ్ధి: రూ 50 కోట్లు, 2023లో కరవు వల్ల 14,853 ఎకరాలలో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నందుకు10,454 మంది రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ లబ్ధి:రూ రూ 10 కోట్లు.?వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల లబ్ధి: రూ 6,31,11,066,?వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా ద్వారా ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా ఇన్ పుట్ సబ్సిడీ అందించి రైతుకు వెన్నుదన్నుగా అప్పటి జగన్ ప్రభుత్వం నిలిచిందని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

# డబ్ల్యూటీసీ టోర్నీ.. ఇండియాకు దక్కే ప్రైజ్‌మనీ ఎంతంటే?



ముంబై : వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఇవాళ ప్రారంభం అవుతోంది. దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరగనున్నది. డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీ(%ఔజ ౡతీఅఓవ వీశీఅవఎ%)ని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో ఇప్పటికే వెల్లడించారు. టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇవ్వనున్నారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా.. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది 2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవువా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

# పూరన్ వీడ్కోలు.. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ పలికిన విండీస్ హిట్టర్



పోర్ట్ ఆఫ్ స్పెయిన్: ఈ ఏడాది స్టార్ క్రికెటర్ల రిటైర్మెంట్ల పరంపరను కొనసాగిస్తూ మరో ఆటగాడు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆధునిక క్రికెట్‌లో బంతిని బలంగా బాదగల సమర్థుడు, టీ20 క్రికెట్‌లో సంచలన బ్యాటింగ్‌తో దుమ్మురేపుతున్న వెస్టిండీస్ వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు రిటైర్మెంట్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. అతడి వయసు 29 ఏండ్లు మాత్రమే కావడం గమనార్హం. 2016లో కరేబియన్ జట్టు తరఫున అరంగేట్రం చేసిన ఈ హార్డ్ హిట్టర్.. ఇప్పటిదాకా 106 టీ20లు, 61 అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో పూరన్ (2,275 రన్స్) అగ్రస్థానంలో ఉన్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో అతడు.. 39.66 సగటుతో 1,983 రన్స్ సాధించాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న వెస్టిండీస్ టీ20 జట్టులో పూరన్‌కు చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలోనే పూరన్.. ఇంటర్నేషనల్ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికినట్టు వార్తలు వస్తున్నాయి. రిటైర్మెంట్‌పై పూరన్ స్పందిస్తూ.. 'సుదీర్ఘ ఆలోచనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నా. ఈ ఆట నాకు చాలా ఇచ్చింది. మెరూన్ రంగు జెర్సీ ధరించడం, జాతీయ గీతం కోసం నిలబడటం నాకు ఎంతో ప్రత్యేకం' అని రాసుకొచ్చాడు. ఈ ఏడాది స్టార్ క్రికెటర్ల రిటైర్మెంట్ల పరంపరను కొనసాగిస్తూ మరో ఆటగాడు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆధునిక క్రికెట్‌లో బంతిని బలంగా బాదగల సమర్థుడు, టీ20 క్రికెట్‌లో సంచలన బ్యాటింగ్‌తో దుమ్మురేపుతున్న వెస్టిండీస్ వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు రిటైర్మెంట్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. పూరన్ చివరిసారిగా 2024 డిసెంబర్‌లో వెస్టిండీస్ తరఫున టీ20 మ్యాచ్ ఆడాడు. 2022లో విండీస్ పరిమిత ఓవర్ల జట్టుకు సారథిగా నియమితుడైన పూరన్.. ఆ ఏడాది టీ20 వరల్డ్ కప్ పరాభవం తర్వాత ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. జాతీయ జట్టు నుంచి వైదొలిగినా ఫ్రాంచైజీ క్రికెట్‌లో అతడు కొనసాగనున్నాడు. ఐపీఎల్‌లో పూరన్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతున్న విషయం విదితమే. ఇటీవలే ముగిసిన 18వ సీజన్‌లో అతడు..196 సగటుతో 524 రన్స్ చేశాడు

# ఎలావెనిల్‌కు కాంస్యం.. ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్



**మ్యూనిచ్:** జర్మనీ వేదికగా జరుగుతున్న ఐఎస్–ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత్ బోణీ కొట్టింది. పోటీల తొలిరోజైన మంగళవారం భారత యువ షూటర్ ఎలావెనిల్ వాలరివన్ కాంస్య పతకంతో మెరిసింది. మహిళల 10మీటర్ల ఎయిర్‌రైఫిల్ విభాగం ఫైనల్లో ఎలావెనిల్ 231.2 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం ఒడిసిపట్టుకుంది. ఇదే కేటగిరీలో జిఫీ వాంగ్ (252.7, చైనా), ఎన్జీ క్వోన్ (252.6, కొరియా) వరుసగా స్వర్ణ, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. అంతకుముందు జరిగిన క్వాలిఫయింగ్ పోరులో ఎలావెనిల్ 635.9 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో 2023లో నాన్సి (634.7)రికార్డును తాజాగా ఎలావెనిల్ అధిగమించింది. మరోవైపు మహిళల 25మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో తెలంగాణ యువ షూటర్ ఇషాసింగ్ (294)నాలుగో స్థానంలో నిలిచింది. ఇదే కేటగిరీలో పోటీపడ్డ దివ్య (11), మనుభాకర్ (15), సిమ్రన్‌ప్రీత్‌కౌ ర్(24), రాహి సర్నోబత్ (47) తీవ్రంగా నిరాశపరిచారు.

# భారత్‌కు భంగపాటు.. ఏఎఫ్‌సీ ఏషియన్‌కప్



**హాంకాంగ్:** ప్రతిష్టాత్మక 2027 ఏఎఫ్‌సీ ఏషియన్‌కప్ టోర్నీకి అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన మ్యాచ్‌లో భారత్‌కు భంగపాటు ఎదురైంది. మంగళవారం హాంకాంగ్‌తో జరిగిన క్వాలిఫయర్ మ్యాచ్‌లో భారత్ 0–1 తేడాతో ఓటమిపాలైంది. మ్యాచ్ మరికొద్ది నిమిషాల్లో ముగుస్తుందనగా దక్కిన పెనాల్టీని హాంకాంగ్ చక్కగా సద్వినియోగం చేసుకుంది. మ్యాచ్ అదనపు సమయం(90ం1)లో భారత గోల్‌కీపర్ విశాల్ కైత్ చేసిన తప్పిదంతో వచ్చిన పెనాల్టీని పెరీరా గోల్ చేయడంతో హాంకాంగ్ విజయం ఖరారైంది. చివరి వరకు రెండు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరుగగా, చివరి నిమిషంలో చేసిన తప్పుతో టీమ్‌ఇండియా మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఈ ఓటమితో గ్రూపు–సీలో భారత్ ఒక పాయింట్‌తో రెండో స్థానంలోఉండగా, హాంకాంగ్(4) అగ్రస్థానంలో ఉంది.

# ఐసీసీ ఆల్ ఆఫ్ ఫేమ్'లో భారత దిగ్గజాలు
## ఆ 11 మందిలో మహిళలు ఇద్దరే



అంతర్జాతీయ క్రికెట్‌లో చెరగని ముద్ర వేసిన ఆటగాళ్లను ఐసీసీ ఆల్ ఆఫ్ ఫేమ్‌తో గౌరవిస్తుంటుంది. తాజాగా భారత జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. తద్వారా ఘనత సాధించిన 11వ టీమిండియా ఆటగాడిగా మహీ నిలిచా డు. ఈసారి అతడితోపాటు మరో ఆరుగురు క్రికెటర్లకు ఆల్ ఆఫ్ ఫేమ్ గౌరవం కల్పించింది ఐసీసీ. తొలినాళ్లలో టీమిండియాకు విశేష సేవలందించిన ఆటగాళ్లలో కొందరు ఈ మర్యాదను స్వీకరించారు. ధోనీ కంటే ముందు 11 మంది భారత దిగ్గజాలు ఆల్ ఆఫ్ ఫేమ్‌లో స్థానం సంపాదించారు. మనదేశం నుంచి తొలి సారి ఈ జాబితాలో చేరింది ఎవరో తెలుసా..

# రూ.3వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు..?



ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆన్‌లైన్ చెల్లింపులే జరుగుతున్నాయి. చిన్న మొత్తం నుంచి పెద్ద మొత్తంలో యూపీఐ ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం తదితర యాప్స్ సహాయంతో డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. టీ దుకాణంలో రూ.10 పెట్టి ఛాయ్ తాగినా సరే యూపీఐ చేసేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వం యూపీఐ డిజిటల్ చెల్లింపులను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. అయితే, త్వరలోనే యూపీఐ లావాదేవీలపై మర్చెంట్ ఛార్జీల విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మర్చంట్ టర్నోవర్ కంటే ట్రాన్సాక్షన్ విలువ ఆధారంగానే ఛార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. రూ.3 వేల కంటే ఎక్కువ ఉన్న అన్ని యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న మొత్తాలపై మాత్రం ఎలాంటి ఫీజులు ఉండవని సమాచారం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక సేవల విభాగం ఉన్నతాధికారుల మధ్య చర్చల దశలో ఉన్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు యూపీఐ, రూపే లావాదేవీలపై అన్ని రకాల ఎండీఆర్ ఛార్జీలను ప్రభుత్వం 2022లో రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలుయూపీఐ.. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిని అభివృద్ధి చేసింది. డిజిటల్ పేమెంట్స్‌లో యూపీఐ సరికొత్త విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. ఇక ఈ ఏడాది యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల మే నెలలో రూ.25.14 లక్షల కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది. అంతక్రితం నెలలో జరిగిన రూ.23.94 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే ఐదు శాతం అధికమయ్యాయని తెలిపింది. సంఖ్యాపరంగా చూస్తే 1,867.7 కోట్ల లావాదేవీలు జరిపారు. అలాగే ఏప్రిల్ నెలలో ఇది 1,789.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో జరిగిన రూ.20.44 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలతో పోలిస్తే మాత్రం 23 శాతం వార్షిక వృద్ధి నమోదైందని పేర్కొంది.


# వివో సరికొత్త 5జీ ఫోన్
## వచ్చేసింది ఫీచర్లు, ధర వివరాలు..!



చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ వివో తన టీ4 సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. ఇప్పటికే స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ వివో టీ4 అల్ట్రా 5జీ పేరుతో యూజర్లకు పరిచయం చేసింది. 50 ఎంపీ కెమెరా, 5500 బ్యాటరీతో బడ్జెట్ ధరలో అందుబాటులోకి తెచ్చింది. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు భారత మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ మొబైల్ ఫీచర్ల వివరాలు ఇవే..ఈ సరి కొత్త ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల (16.94 సెంటీమీటర్లు) క్వాడ్–కర్వ్డ్ డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. ఇందులో ఉపయోగించింది. అదేవిధంగా ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15 పై రన్ అయ్యే ఈ ఫోన్‌లో 3.1 స్టోరేజ్ అందుబాటులో ఉన్నాయి. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ సపోర్ట్‌తో 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 ప్రైమరీ కెమెరా, 50ఎంపీ 3ఎక్స్ పెరిస్కోప్ లెన్స్, 8ఎంపీ అల్ట్రా–వైడ్ కెమెరా ఉన్నాయి. సెల్ఫీ ప్రియుల కోసం, ఈ ఫోన్‌లో 50సెల్ఫీ కెమెరా ఉన్నాయి. ఇందులో 90ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,500%ఎ% బ్యాటరీ ఉండనుంది. ధర వివరాలు..ఈ ఫోన్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ ర్యామ్,256జీబీ స్టోరేజ్ కలిగిన వేరియంట్ ధర రూ. 34,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్ వేరియంట్ రూ. 36,999, 12జీబీ ర్యామ్, 512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 38,999గా ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను భారతదేశంలో ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేయవచ్చు. వివో ఇండియా ఈ–స్టోర్, ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో (ఆఫ్‌లైన్‌లో) ఈ ఫోన్ అందుబాటులో ఉండనుంది. ఈ ఫోన్ మెటియోర్ గ్రే, ఫీనిక్స్ గోల్డ్ కలర్ వేరియంట్‌లలో అందుబాటులో ఉంటుంది.

# ఈక్విటీ ఫండ్లకు తగ్గుతున్న గిరాకీ

**గత నెల 13 నెలల కనిష్ఠానికి పెట్టుబడుల రాక**
**మే నెలలో రూ.19 వేల కోట్లకు పరిమితం**



**న్యూఢిల్లీ/:** దేశీయ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల (ఎంఎఫ్)కు గిరా కీ తగ్గిపోయింది. గత నెలలో వచ్చిన పెట్టుబడులు 13 నెలల కనిష్ఠానికి దిగజారాయి. మే నెలలో రూ.19,013 కోట్లకు పరిమితమయ్యాయి. 2024 ఏప్రిల్ తర్వాత ఈ స్థాయిలోనే ఉండటం ఇదే తొలిసారి. నాడు రూ.18,917 కోట్లు వచ్చాయి. కాగా, ఈసారి లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ ఫండ్స్ అన్నింటిలోకి ఇన్వెస్ట్‌మెంట్లు పడిపోవడం గమనార్హం. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడమే కారణమని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అలాగే సూచీలు కన్సాలిడేషన్ దశలోకి వెళ్తుండటం కారణమేనంటున్నారు. వరుసగా ఐదో నెల ఈక్విటీ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు క్షీణించడం వరుసగా ఇది ఐదో నెల. ఇక ఈ ఏడాది ఏప్రిల్‌తో పోల్చితే మే నెలలో దాదాపు 22 శాతం పతనం కనిపిస్తున్నట్టు మంగళవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) తెలిపింది. ఈక్విటీ ఎంఎఫ్‌ల్లోకి నెలవారీగా ఎంతోకొంత పెట్టుబడులు రావడం మాత్రం సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు ఇన్వెస్టర్లలో ఆదరణ బాగానే కనిపిస్తున్నది. మే నెల లో రూ.26,688 కోట్లు వచ్చాయి. ఏప్రిల్‌లో రూ.26,632 కోట్లుగా నమోదయ్యాయి. సెన్సెక్స్ 1.05 పాయింట్లు పెరిగి 25,104.25 వద్ద నిఫ్టీ నిలిచింది. నిజానికి అంతకుముందు 4 రోజులపాటు రెండు సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డ విషయం టెలికం, ఆర్థిక సేవలు తదితర రంగాల షేర్లు నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ 0.33 శాతం, స్మాల్‌క్యాప్ 0.04 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్ షేర్లలో ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ, ఆర్‌ఐఎల్ షేర్లు నష్టపోయాయి. మే నెలలో పెట్టుబడుల తీరిది.. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి అత్యధికంగా రూ.3,841 కోట్ల పెట్టుబడులు. ఈక్విటీ ఆధారిత సేవింగ్ స్కీముల నుంచి రూ.678 కోట్ల పెట్టుబడులు ఉపసంహరణ. వాల్యూ ఫండ్స్‌ల నుంచి రూ.92 కోట్లు, డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్‌ల నుంచి రూ.21 కోట్లు ఔట్. లార్జ్‌క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.1,250 కోట్లు వచ్చాయి. ఏప్రిల్‌లో రూ.2,671 కోట్లు పోయాయి. మిడ్‌క్యాప్ ఫండ్స్ నుంచి రూ.2,808 కోట్లు వెనక్కి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ. 3,214 కోట్లు రాక. రూ.292 కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించిన గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్). డెట్ ఫండ్స్‌ల నుంచి రూ.15,908 కోట్లు ఔట్

# హైదరాబాద్‌లో ఆల్‌కార్గో గతి ఎయిర్ డెలివరీ సేవలు



**ముంబై, :** లాజిస్టిక్, సరఫరా సేవల సంస్థ ఆల్‌కార్గో గతి లిమిటెడ్..డైరెక్ట్ ఎయిర్ సర్వీసులను మరో ఎనిమిది నగరాలకు విస్తరించింది. కేవలం 24 గంటల్లో డెలివరీ చేయడానికి ఈ ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ సర్వీసులను హైదరాబాద్‌తోపాటు ముంబై, పుణె, కోల్‌కతా, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో ప్రవేశపెట్టింది. లాజిస్టిక్, సరఫరా సేవల సంస్థ ఆల్‌కార్గో గతి లిమిటెడ్..డైరెక్ట్ ఎయిర్ సర్వీసులను మరో ఎనిమిది నగరాలకు విస్తరించింది దేశవ్యాప్తంగా 34 కమర్షియల్ ఎయిర్‌పోర్ట్స్‌తో అనుసంధానం అందుబా టులోకి తీసుకొచ్చి ంది. కావ డా నికి సంస్థ..ఎయిర్ ఎక్స్‌ప్రెస్‌తో ఒప్పందాన్ని కూడా కుదుర్చుకున్నది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో డ్రగ్స్ కలకలం



ప్రముఖ టాలీవుడ్ సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలు వివాదాలకు దారి తీశాయి. చేవెళ్లలోని త్రిపుర రిసార్టులో మంగ్లీ బర్త్‌డే పార్టీ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించగా.. ఈ దాడుల్లో భారీగా గంజాయి, విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్టీకి హాజరైన పలువురికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలడం కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే.. చేవెళ్ల మండలం పరిధిలోని త్రిపుర రిసార్టులో మంగ్లీ పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ పార్టీకి సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు పలువురు యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయితే పార్టీలో మాదకద్రవ్యాల వినియోగం రిసార్టుపై దాడులు చేశారు. అయితే ఈ సోదాల్లో పెద్ద మొత్తంలో గంజాయి, వివిధ రకాల విదేశీ మద్యం సీసాలు లభ్యమయ్యాయి. పార్టీలో ఉన్న పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారికి డ్రగ్ టెస్టులు నిర్వహించారు. ఈ పరీక్షల్లో కొన్ని సాంపుల్స్‌కు డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిసింది. డ్రగ్స్ వినియోగించిన వారిలో కొందరు ప్రము ఖుల పిల్లలు కూడా ఉన్నట్లు సమాచా రం. ఈ ఘటనతో సినీ వర్గాల్లో, ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల వాడకంపై మరోసారి ఆందో ళన వ్యక్తమవుతో ంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దీనిపై లోతైన దర్యాప్తు చేస్తున్నారు. పార్టీ నిర్వాహకుల పాత్రపైనా పోలీసులు దృష్టి సారించారు. డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకునేందుకు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉస్తాద్ భగత్ సింగ్ నుండి క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్.. ఇక ఆగేదేలే



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తను కమిటైన సినిమాలని పూర్తి చేస్తూ వస్తున్నాడు. ముందుగా హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసిన పవన్ రీసెంట్‌గా ఓజీ కూడా పూర్తి చేశాడు. ఈ రెండు చిత్రాలు డిఫరెంట్ జానర్స్‌లో రూపొందగా, అవి ప్రేక్షకులకి పిచ్చెక్కించడం ఖాయం. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని కూడా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. తాజాగా మైత్రి మూవీ మేకర్స్ ఓ వీడియో విడుదల చేస్తూ పవన్ కళ్యాణ్ సెట్‌లో అడుగుపెట్టినట్టు తెలియజేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ చాలా స్టైలిష్‌గా కనిపించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. జూన్ 10 నుండి షూట్ మొదలు కాగా, ఈ రోజు పవన్ జాయిన్ అయినట్టు తెలుస్తుంది. వీడియోలో మనం శ్రీలీలని కూడా గమనించవచ్చు. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం రూపొందుతుంది. ఈ చిత్రానికి ఫేమస్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. రామ్-లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఆనంద్ సాయి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తుండగా, స్క్రీన్ ప్లే రైటర్ గా కె. దశరథ్ , అడిషినల్ రైటర్ గా సి చంద్ర మోహన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తొలి షెడ్యూల్ 30 రోజుల పాటు నాన్‌స్టాప్‌గా జరగనుందట. ఈ షెడ్యూల్ లో ప్రధాన పాత్రధారులకి సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు తెలుస్తుంది. రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాతో ఫ్లాపును మూట గట్టుకున్న శ్రీలీల ఉస్తాద్ భగత్ సింగ్‌పై చాలానే ఆశలు పెట్టుకుంది. దాంతో పాటూ ఫ్లాపులో ఉన్న శ్రీలీలకు ఇప్పుడు హిట్ అవసరం చాలానే ఉంది. ఈ చిత్రాన్ని శ్రీలీల తన కెరియర్ స్టార్టింగ్‌లో ఒప్పుకుంది. ఈ చిత్రంతో తన ఫేట్ మారిపోతుందని శ్రీలీల అనుకుంది. కాని పలు కారణాల వలన మూవీ ఆగింది. అయితే మధ్యలో శ్రీలీల చేసిన కొన్ని సినిమాలతో ఆమెకి మంచి స్టార్‌డమ్ వచ్చింది. ఇటీవల వరుస ఫ్లాపులతో శ్రీలీల కెరియర్ డైలమాలో పడింది. అయితే కెరీర్ లో మరింత ముందుకెళ్లడానికి అర్జెంటుగా ఈ సినిమా హిట్ అవసరం. ఉస్తాద్ భగత్ సింగ్ హిట్ అయితే శ్రీలీల మార్కెట్ పెరగడం ఖాయం.

# మాల్దీవ్స్‌లో కీర్తి సురేష్ రొమాంటిక్ వెకేషన్.. ఫొటోలు



ప్రముఖ నటి కీర్తి సురేష్ గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన చిన్ననాటి స్నేహితుడు అంటోని తట్టిల్‌ని ఈ అమ్మడు 2024లో పెళ్లి చేసుకుని తన సింగిల్ లైఫ్‌కి స్వస్తి పలికింది. అయితే ఇటీవల బాలీవుడ్ సినిమా బేబి జాన్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన కీర్తి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారింది. ఇప్పటికే అక్క అనే వెబ్ సిరీస్‌తో పాటు రివాల్వర్ రీటా అనే సినిమాలో నటిస్తుంది. అయితే ప్రస్తుతం సినిమాలకు విరామం తీసుకున్న కీర్తి తాజాగా మాల్దీవ్స్ వెకేషన్‌కి చెక్కేసింది. తన భర్తతో కలిసి మాల్దీవ్స్‌లో ఎంజాయ్ చేస్తున్న రొమాంటిక్ ఫొటోలను తాజాగా సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.

# ఈ సారి డబుల్ డోస్ కామెడీ.. 'పంచాయత్ సీజన్ 4' ట్రైలర్ వచ్చేసింది




ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో సూపర్ హిట్ అయిన పాపులర్ వెబ్ సిరీస్ పంచాయత్ తాజాగా నాలుగో సీజన్ రాబోతుంది. ఇప్పటికే మూడు సీజన్‌లు రాగా సూపర్ హిట్ అందుకున్నాయి. అయితే తాజాగా ఈ వెబ్ సిరీస్ నుంచి నాలుగో సీజన్ రాబోతుంది. జూన్ 24 నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుండగా.. తాజాగా ట్రైలర్ విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. ఈసారి ఫులేరా గ్రామంలో ఎన్నికల కోలాహలం మొదలైనట్లు తెలుస్తుంది. ప్రధాన్ జీ (రఘుబీర్ యాదవ్), భూషణ్ (దుర్గేష్ కుమార్) మధ్య తీవ్రమైన పోటీ జరగబోతున్నట్లు స్పష్టమవుతోంది. ట్రైలర్‌లో ఎన్నికల ప్రచారం, రాజకీయ వ్యూహాలు, ఊహించని మలుపులు హైలైట్ అయ్యాయి. ప్రధాన్ జీ, భూషణ్ తమ మద్దతుదారులతో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్న ఉత్కంఠ ప్రేక్షకుల్లో నెలకొంది. గత సీజన్లలో అలరించిన జితేంద్ర కుమార్ (అభిషేక్), నీనా గుప్తా (మంజు దేవి), ఫైసల్ మాలిక్, చందన్ రాయ్ ఈ సీజన్‌లోనూ తమ పాత్రలను కొనసాగిస్తున్నారు.

# ఆ సమయంలో నిజంగానే పూనకాలు వచ్చాయన్న నవీన్ చంద్ర



టాలీవుడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ నవీన్ చంద్ర గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఆయన హీరోగా, విలన్‌గా తెలుగు సినిమాలలో నటించి మెప్పించాడు. అరవింద సమేత చిత్రంలో ఆయన ఆవేశం, కత్తులతో హత్య చేయడం వంటి పాత్రల్లో జీవించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమాతో నవీన్ చంద్ర క్రేజ్ మరింత పెరిగింది. అనంతరం కూడా నవీన్ చంద్ర దాదాపు అలాంటి పాత్రలు పోషించాడు. ఇక అమ్ము అనే చిత్రంలో అయితే ప్రతి క్షణం భార్యని కనెక్ట్ కనిపించిన కూడా మాట్లాడడానికి కాస్త చంద్ర పెట్టుకుని భార్యకి నరకం చూపిస్తాడు. ఆ తర్వాత వచ్చిన జిగర్ తాండా లోకూ భిన్నమైన ఉన్న పాత్రల్లో జీవించేశాడు. ఈ సినిమాల ప్రభావం ఆయన చుట్టాలు, ఆయన నివశించే చుట్టుపక్కల మహిళలపై బలంగా పడింది. అందుకే వారు నవీన్ చంద్ర భార్యను ఓ సారి ఆసక్తికర ప్రశ్న వేసారట.. నవీన్ చంద్ర భార్య ఓర్మాని చుట్టు పక్కలవారు.. నిన్ను నీ భర్త సరిగ్గా చూసుకుంటాడా, లేదంటే నిత్యం ఏడిపిస్తూ ఉంటాడా? నువ్వేమి భయపడకు. చేద్దాం అని అనేవారట. అప్పుడు ఓర్మా మా వారు బంగారం అంటూ కితాబిచ్చిందట. అంటే నవీన్ చంద్ర తన నటనతో ఆడియన్స్ అంతగా ఇన్వాల్వ్ అయ్యేలా చేశారు. ఇక నవీన్ చంద్ర నటించిన సూపర్ హిట్ చిత్రం అందాల రాక్షసి జూన్ 13న రీరిలీజ్ కాబోతుంది. ఇందులో రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ముఖ్య పాత్రలు పోషించారు. అందమైన ప్రేమకథగా రూపొందిన ఈ చిత్రం రీరిలీజ్‌కి రెడీ అవుతున్న నేపథ్యంలో నవీన్ చంద్ర పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో అందాల రాక్షసి సినిమా టెంపుల్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నిజంగా పూనకం వచ్చిందని అన్నారు. ఆకాశం చూస్తున్నప్పుడు నేను అలా ఉండిపోయా. కట్ చెప్పట్లేదు. నిజంగానే ఆ సమయంలో పూనకం వచ్చిందని నవీన్ చంద్ర అన్నారు. ఆయన కామెంట్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి.

# 'కూలీ' ఎఫెక్ట్.. దిల్ రాజ్ చేతికి వార్ 2 రైట్స్..!




బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ చిత్రం 'వార్ 2' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతుంది. హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనుండగా.. ఎన్టీఆర్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ఆగష్టు 14న విడుదల కానుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే ఈ సినిమా తెలుగు హక్కులకు సంబంధించి కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. మొదటి భాగం ఘన విజయం సాధించడంతో, ఈ సీక్వెల్‌పై అభిమానుల్లో మరియు సినీ ప్రేమికుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. చిత్రంపై ఉన్న బజ్ కారణంగా.. 'వార్ 2' తెలుగు వెర్షన్ కోసం భారీ ఆఫర్లు వచ్చాయి. ఒక ట్రైంలో అయితే రూ.120 కోట్ల వరకు ఈ సినిమా రైట్లు వెళ్లినట్లు సమాచారం. అయితే చిత్రంపై ఉన్న బజ్ కారణంగా.. యష్ రాజ్ ఫిలింస్ ఎవరికి అమ్మకుంగా సొంతగా విడుదల చేద్దాం అనుకుంది. కానీ ఈ లోపే తమిళం నుంచి రజనీకాంత్ కూలీ కూడా ఆగష్టు 14నే వస్తుండటంతో ఆలోచనలో పడ్డారు మేకర్స్. దీంతో తాజాగా ఈ సినిమా హక్కులను టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజుకి అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దిల్ రాజుకి ఇటు తెలంగాణతో పాటు అటు ఏపీలో మంచి డిస్ట్రిబ్యూషన్ అనుభవం ఉండడంతో దిల్ రాజుకి ఇస్తే మూవీ మంచి వసూళ్లు సాధిస్తుందని చిత్రబృందం భావించినట్లు సమాచారం. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు.

# డంప్‌యార్డ్‌లో 6-7 గంటలు ఉన్న రష్మిక.. ఎలాంటి వాసన కూడా రాలేదట..!



శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలలో రూపొందుతున్న చిత్రం కుబేర. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చారు. తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఇటీవల చిత్రంలోని 'పీ పీ డుమ్ డుమ్' పాటని ముంబైలో గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో ధనుష్, నాగార్జున, రష్మిక సహా పలువురు నటీనటులు పాల్గొన్నారు. రష్మిక గురించి నాగార్జున, ధనుష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ధనుష్ మాట్లాడుతూ%ొ% చిత్రంలో నాగార్జునతో కలసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. ముఖ్యంగా ఈ సినిమాలో బెగ్గర్ క్యారెక్టర్ ని ప్లే చేశానని.. ఈ పాత్ర కోసం ఎంతో రీసెర్చ్, హోమ్ వర్క్ ఏమి చేయలేదు. శేఖర్ బ్రిలియంట్ డైరెక్టర్ అని ఆయనను ఫాలో అయ్యానని తెలిపారు. ఇక ఈ చిత్రంలో ఓ సీన్ కోసం డంప్ యార్డ్‌లో దాదాపు 7 గంటల పాటు తాను, రష్మిక షూటింగ్‌లో పాల్గొన్నామని చెప్పారు అక్కడ అంతసేపు ఉన్నా ఆమె బాగానే ఉందని.. రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలలో తనకేం వాసన రావట్లేదు అని చెప్పిందని నవ్వుతూ చెప్పారు ధనుష్. ఆమెకు ఏమైందో తనకు తెలియదు (నవ్వుతూ) అని.. ఎటువంటి అసౌకర్యంగా ఫీల్ కాకుండా సినిమా కోసం అలా కష్టపడడం గొప్ప విషయమంటూ పొగడ్తలు కురిపించాడు ధనుష్. ఇక నాగార్జున కూడా రష్మికని ఆకాశానాకి ఎత్తేశారు. రష్మిక ఒక పవర్‌శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, రష్మిక, నాగార్జునతో కలసి పని చేయడం చాలా నాగార్జున ప్రధాన పాత్రలలో రూపొందుతున్న చిత్రం కుబేర. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చారు. తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. హౌజ్ అని అన్న నాగార్జున.. మేమెవ్వరం రెండు మూడు వేల కోట్ల హీరోలం కాదని, రష్మిక మందన్న మాత్రం ఆ క్లబ్బులో చేరిపోయిందని పొగడ్తలు కురిపించారు. యానిమల్, పుష్ప 2, చావాలను ఉద్దేశించి నాగార్జున చేసిన కామెంట్స్ తో ఒక్కసారిగా ప్రాంగణం చప్పట్లతో మారుమ్రోగిపోయింది. శేఖర్ కమ్ములతో పని చేయడానికి 15 సంవత్సరాల నుంచి ఎదురు చూస్తుంటే ఈ సినిమాతో అది నెరవేరిందని నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. విలన్ జిమ్ షర్బ్ గురించి నాగార్జున ప్రత్యేక ప్రశంసలు అందించడం గమనార్హం. తనకంటే తెలుగు బాగా మాట్లాడాడంటూ ప్రత్యేక కితాబు ఇచ్చేశారు. ఇక తన క్యారెక్టర్ గురించి ఇప్పుడే రివీల్ చేయనని అన్నారు.


## సినీ ఇండస్ట్రీలో 40 ఏండ్లు పూర్తిచేసుకున్న శివరాజ్ కుమార్..

# మెగాస్టార్ చిరంజీవి స్పెషల్ విషెస్



దిగ్గజ నటుడు, కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 40 ఏండ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు కన్నడ సినీ ప్రముఖులతో ఇతర భాష నటులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి కూడా శివరాజ్‌కుమార్‌కి ప్రత్యేక విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఒక వీడియోను విడుదల చేశాడు. శివరాజ్ కుమార్ తండ్రి నటుడు రాజ్ కుమార్‌తో నాకు ప్రత్యేకమైన అనుభందం ఉంది. ఆయన నాకు తండ్రిలాంటివారు. అతను కేవలం ఒక సూపర్ స్టార్ కంటే కూడా ఒక డెమి గాడ్. అతడితో ఉన్న రిలేషన్ వలన వారి ఫ్యామిలీ నాకు కూడా కుటుంబంలాగా మారిపోయింది. అతడి కొడుకులు శివరాజ్ కుమార్, అప్పు(పూనీత్ రాజ్ కుమార్), రాఘవేంద్ర నా ఫ్యామిలీగా మారారు. అయితే రాజ్‌కుమార్ వారసుడిగా ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే సూపర్‌స్టార్‌గా ఎదిగాడు శివరాజ్ కుమార్. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అద్భుతమైన విజయాన్ని సాధించారు. నా కళ్ళ ముందే సూపర్‌స్టార్‌గా ఎలా ఎదిగాడో చూడటం నా నింపుతుంది. ఆయన సినిమాల్లోకి వచ్చి అప్పుడే 40 పూర్తి చేసుకున్నారంటే నమ్మబుద్ధి కావట్లేదు. ఇది ఎంతో ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ మైలురాయిని చేరుకున్నందుకు నిన్ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. నువ్వు ఇలాంటి మరిన్ని విజయాలను యువతకి మీ సినిమాలు స్ఫూర్తిగా నిలవాలని చిరంజీవి చెప్పుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది

# 'వార్ 2'కి డబ్బింగ్ షురూ చేసిన ఎన్టీఆర్




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ తన అప్‌కమింగ్ చిత్రం వార్ 2 సినిమాకి డబ్బింగ్ మొదలు పెట్టాడు. ఇందుకు సంబంధించిన వీడియోను యష్‌రాజ్ ఫిలిమ్స్ తాజాగా పంచుకుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. ఎన్టీఆర్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. కియా రా అద్వానీ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా ఇండెపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861